
# ఆశ్చర్యకరమైన విషయాలు




రచన :

బ్రహ్మర్షి

## తటవర్తి వీరరాఘవరావు

# ఆశ్చర్యకరమైన విషయాలు



**రచన & ప్రచురణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు**

మొదటి ముద్రణ : నవంబరు, 2025

ప్రతులు : 2,000

**వెల : రూ.70/-**

**పుస్తకముల కొరకు :-**

**తటవర్తి వీరరాఘవరావు,**

**తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.**

**సెల్ : 94901 71853, 9440309812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 10)గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 11) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 12) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 13) పంచకోశాలు | - | రూ.60/- |
| 14) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 15) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 16) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

## YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు

a) Channel Name : Tatavarthy Veera Raghava Rao. ఇందులో 4500 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

b) అలాగే PMC వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క YouTube Channel ప్రారంభించారు. Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao

c) తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు Tatavarty Spiritual Trainees ఛానెల్‌లో చూడండి.

d) Direct గా YouTube app లోకి వెళ్ళి search bar లో Tatavarthy Veera Raghava Rao అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

# ఆశ్చర్యకరమైన విషయాలు

ప(శ్రీజీ ఆశ్చర్యకరమైన విషయాలు కొన్ని చెప్పడం జరిగింది. అవేమిటో తెలుసుకుందాం.

ఈ ఆశ్చర్యకరమైన విషయాల్లో ప్రాపంచికమైనవి ఉన్నాయి, ఆధ్యాత్మికమైనవి కూడా ఉన్నాయి. ప్రాపంచికమైనవి అందరూ చెప్తారు, కాని ఆధ్యాత్మికమైనవి కొందరే చెప్పగలరు. ఇప్పుడు మనం ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నాం కాబట్టి ఈ మార్గంలో ఆశ్చర్యకరమైనవి ఏమిటో కొన్ని తెలుసుకుందాం.

**"మనమందరం మన చుట్టు ప్రక్కల మనుషులందరూ చనిపోవడం చూస్తున్నా, నేనేదో ఉండేవాడిని అన్నట్టుగా జీవించడమే ఆశ్చర్యకరమైన విషయం".**

భగవద్గీతలో కూడా స్పష్టంగా చెప్పబడింది. "పుట్టినవాడు మరణించక తప్పదు, మరణించినవాడు పుట్టక తప్పదు" అని. అంటే ఏ మనిషికైనా చావు, పుట్టుకలు తప్పవు. అందుచేత మరణం అన్నది సర్వసాధారణమైన విషయం. చావు అంటే ఆత్మ శరీరాన్ని వదిలిపెట్టడం, జన్మ అంటే ఆత్మ శరీరంలో ప్రవేశించడం. ఇది సృష్టికర్త ఏర్పాటు చేసినది. దీన్ని మార్చడం ఎవరికీ సాధ్యం కాదు.

నేను కూడా ఏదో ఒక రోజు నా శరీరాన్ని వదిలి పెట్టేస్తాను అనే విషయాన్ని అర్థం చేసుకోవడం బుద్ధి ఉన్నవాడి లక్షణం. అందుచేత తెలివైనవాడు ఎప్పుడూ ఇది గుర్తుంచుకుంటూ ఉండాలి. ఏ సమయంలోనైనా నా జీవితం ముగియవచ్చు అనుకుంటూ దానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. అలా ఉన్నప్పుడు మీరు చేయాలనుకున్న పనులు బద్ధకించకుండా చేస్తారు, సమయాన్ని వృథా చేయరు, ప్రతి నిమిషం విలువైనదని తెలుసుకుంటారు. ఆత్మ లాభం కోసమే జీవితాన్ని ఉపయోగిస్తారు.

అందుచేత ఎవ్వరూ ఇక్కడ శాశ్వతంగా ఉండేవాళ్ళం కాదు, భూమి మీదకు వచ్చి పోయే వాళ్ళమే అని తెలుసుకోవాలి. ప్రతి ఇంట్లో ఇది మామూలుగా జరిగే సర్వసాధారణమైన విషయం అని తెలుసుకోవాలి.

అందుకే బుద్ధుడు ఒక పిల్లవాడు చనిపోయి తట్టుకోలేక ఏడుస్తూ వచ్చిన ఒక స్త్రీతో ఏమన్నాడంటే! చావు లేని ఇంటి నుంచి ఆవాలు తీసుకొస్తే నీ కొడుకుని బ్రతికిస్తా అన్నాడు. ఆవిడ ఆశతో ఊరంతా తిరిగింది. చావులేని ఇల్లే ఆమెకు కనపడలేదు, ఊరంతా తిరిగాక ఎవ్వరికైనా చావు అన్నది సహజం, దాన్ని ఎవరూ తప్పించలేరు అన్నది ఆమెకు అర్థమైంది. అప్పుడు ఆమె బుద్ధుడు కాళ్ళ మీద పడి ఇప్పుడు నేను ఏం చేయాలో చెప్పండి అని అడిగింది.


అలా యోగీశ్వరులు, బ్రహ్మ జ్ఞానులు, ఈ విషయం అవగాహన కలిగినవారు అవగాహన లేక దుఃఖిస్తున్న వారికి ఈ రకంగా అర్థమయ్యేటట్టు బోధించేవారు. ఏ మానవుడైనా ఆధ్యాత్మికంగా ఎదగాలి అంటే, ఆత్మ పరంగా లాభం పొందాలి అంటే ఈ విషయం ఎప్పుడూ గుర్తుపెట్టుకోవాలి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే! తమ చుట్టూ ఎంతోమంది చనిపోతున్నా తానేదో ఉండిపోయేవాడిలా భావిస్తారు, ప్రవర్తిస్తారు. అందుకే జ్ఞాన బోధ కోసం తన దగ్గరికి వచ్చిన వారిని శిష్యుడిగా చేర్చుకునే ముందు బుద్ధుడు ఒక నియమం పెట్టేవాడు. రెండు నెలలు స్మశానంలో గడిపి రమ్మనేవాడు.

స్మశానంలో ఏముంటుంది? ప్రతిరోజూ కొంతమంది గుంపుగా వచ్చి ఒక శవాన్ని తీసుకురావడం, అక్కడ తగలబెట్టడం, వెళ్లిపోవడం. మర్నాడు ఇంకో గుంపు, ఆ తర్వాత ఇంకో గుంపు. రెండు నెలలు స్మశానంలో ఉన్నా ఇదే చూసేవారు. అప్పుడు వారికి అర్థమయ్యేది, ఓహో నేను కూడా ఇంతే! నా పరిస్థితి కూడా ఇలాంటిదే! నేను కూడా ఏదో ఒక రోజు వెళ్ళిపోవాల్సిందే! అన్నది బాగా అర్థం చేసుకునేవారు.

అందుచేత వాళ్ళు వీటి మీద వ్యామోహం పెంచుకునేవారు కాదు, ఎవరి మీదా మమకారం ఉండేది కాదు. ఏ ఆశయంతో బుద్ధుని దగ్గరకు వచ్చారో ఆ ఆశయం మీదే దృష్టి ఉంచి ఆశ్రమంలో సాధన చేసి బుద్ధుడు చెప్పిన విషయాలు శ్రద్ధగా పాటిస్తూ, సమయాన్ని వృధా చేయకుండా, బద్ధకించకుండా చేసేవారు, జ్ఞానవంతులయ్యేవారు. జీవితంలో చేయవలసింది చేసేవారు, వారి జన్మను ధన్యం చేసుకునేవారు.

అందుచేత ఏ క్షణంలో అయినా నేను నిష్క్రమిస్తాను అన్నది అర్థం చేసుకొని చేయవలసిన పనులు చేయడానికి ప్రయత్నించండి. వ్యర్థమైన వాటికి మీ విలువైన సమయాన్ని వృధా చేయకండి, జన్మలు పెంచుకోకండి.



## ధ్యానం చేసే పద్ధతి
## శ్వాస మీద ధ్యాస



ఎవరికి తగిన సుఖాసనంలో వారు హాయిగా కూర్చుని... చేతులు రెండూ కలిపి... కళ్ళు రెండూ మూసుకుని... ప్రకృతి సహజంగా జరుగుతోన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనిస్తూ వుండాలి!

మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు 'కట్' చేస్తూ... మళ్ళీ, మళ్ళీ శ్వాస మీదకే... ధ్యాస మరల్చుతూ వుంటే.. క్రమక్రమంగా... ఆలోచనా రహిత స్థితి కలుగుతుంది.... చిత్తవృత్తులు నిరోధించబడతాయి... మనస్సు నిర్విషయం, శూన్యం అయిపోతుంది. మనస్సు శాంతిస్తుంది. ఇదే ధ్యాన స్థితి.

ఈ ఆలోచనా రహిత స్థితిలో కలిగే అనేకానేక శారీరక, నాడీ మండల, ఆత్మానుభవాలను గమనిస్తూ వుండాలి. ఆ స్థితిలో విశ్వమయ ప్రాణశక్తి. అపారంగా శరీరంలోకి ప్రవేశించి నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది. ఆ శక్తి వల్ల రోగాలన్నీ తగ్గుతాయి. నాడీమండలశుద్ధి వల్ల కర్మలు పోతాయి.

ప్రతిరోజూ ఎవరి వయస్సు ఎంతుంటుందో... కనీసం అన్ని నిమిషాలు... తప్పనిసరిగా... రోజుకి రెండు సార్లుగా... ధ్యానం చెయ్యాలి.

పత్రిగారు ఇంకా ఏమన్నారంటే...

## “ఎందుకోసం అయితే జన్మ తీసుకున్నామో! అది చేయకుండానే తిరిగి వెళ్ళిపోవడం ఆశ్చర్యకరం”

ప్రతి ఒక్కరు కూడా ఈ జన్మలో ఏదో ఒక విజయం సాధించడం కోసం చక్కగా ప్రణాళిక వేసుకుని భూమి మీదకి వస్తారు. అంటే ఒక పథకాన్ని వేసుకొని పైలోకాల్లో దాని గురించి రిహార్సల్స్ చేసుకొని వస్తారు. రిహార్సల్స్ అంటే పరీక్షలకి వెళ్ళే ముందు మర్చిపోతామని విద్యార్థులు ఎన్నో సార్లు చదువుతారు, చూసుకుంటారు. ఇవన్నీ పైన కూడా అలాగే  చేస్తారు, మరి అలా చేసుకొని భూమి మీదకు వచ్చి అది మర్చిపోయి ఏదేదో చేసుకొని వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం.

ఎందుచేతనంటే! ఆ పైలోక మాస్టర్స్ దగ్గర నేర్చుకొని, ఈసారి ఏమైనా ఇది నేను సాధించాలి అని నిర్ణయించుకున్నది మనమే! తీరా వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా మర్చిపోయి ఏదేదో చేసి మళ్ళీ వెళ్ళిపోవడమే చాలా ఆశ్చర్యకరమైన విషయం.

ఇక్కడ మేము ఎందుకు మర్చిపోతున్నామండి? అని మీరు అనుకోవచ్చు. ఎందుకు మర్చిపోతున్నారంటే! పైలోకాల్లో ఉన్నంతసేపు ఆత్మ ఒక్కటే ఉంటుంది. కానీ భూమి మీదకు వచ్చి శరీరంలో ప్రవేశించాక ఈ ఆత్మ పైన మనసు అనేది ఒకటి ఉంటుంది, దాని పైన ఈ దేహం అనేది ఒకటి ఉంటుంది. ఇలా ఆత్మకి, దేహానికి మధ్యలో మనసు ఒకటి ఉండడం వల్ల ఆత్మ అనుకున్నవి ఈ దేహానికి స్ఫురించవు, అందుచేత ఇవన్నీ మర్చిపోతారు.

ఇంకా కొంతమంది భూమి మీదకి వచ్చాక ఆహార నియమాలు సరిగ్గా పాటించకపోవడం వల్ల ఈ మనసు మలినమై దట్టమైన నల్లని మేఘంలా తయారైపోతుంది. సూర్యుడు ఎంత ప్రకాశవంతమైనా  మబ్బు వల్ల, నల్లటి

మేఘాల వల్ల ఆయన ప్రకాశం భూమ్మీద తగ్గిపోతుంది, చీకటి పడినట్లుగా ఉంటుంది.

అలాగే ఆత్మ ఎంత శక్తివంతమైనా ఈ మలినమైన మనసు వల్ల ఆత్మ యొక్క ప్రకాశం, ఆత్మ యొక్క జ్ఞానం, ఆత్మలో అనుకున్నవి ఏవీ దేహానికి అందవు. ఎదురుగుండా ఉన్నవి తప్ప పైలోకాల్లో అనుకున్నవి స్ఫురణకు రావు.

ముఖ్యంగా ఈ మాంసాహారం, రజోగుణ ప్రధానమైనటువంటి ఆహారాలు, తమోగుణ ఆహారాలు, వెల్లుల్లి, కోడిగుడ్లు ఇవన్నీ కూడా మనసును మలినం చేస్తాయి. ఆ మనసు ఒక దట్టమైన మేఘంలా ఆత్మ చుట్టూ ఆవహించి ఉంటుంది. అందుచేత ఎదురుగా ఏది కనిపిస్తే అదే సరైంది అనుకుంటారు అదే కరెక్ట్ అనుకుంటారు, అలాగే జీవిస్తారు.

చనిపోయినప్పుడు ఈ దేహం వదిలేస్తారు. ఆత్మ ఒక్కటే పైకి వెళ్ళినప్పుడు మళ్ళీ అన్నీ అర్థమవుతాయి. అందుకే పత్రి గారు “నువ్వు దేహంతో ఉంటే మాయలో ఉంటావు, చనిపోతే మాయనుంచి బయట పడి వాస్తవంలో ఉంటావు” అంటారు. నువ్వు అనుకున్నవన్నీ అక్కడ స్ఫురణకి వస్తాయి, అప్పుడు అయ్యో అనుకుంటారు.

కానీ జీవించి ఉండగానే అనుకున్నవి స్ఫురణకు రావాలి అంటే పత్రి గారు మనకు అందించినటువంటి ఈ “శ్వాస మీద ధ్యాస” ధ్యానాన్ని చాలా తీవ్రంగా చేయాలి, “ సాత్వికమైన శాకాహారం” తీసుకుంటూ ఉండాలి. అలా చేసినప్పుడు మనసు శుద్ధి అవుతూ ఉంటుంది. మనసు ఎంత శుద్ధమయితే ఆత్మ అంత ప్రకాశిస్తుంది, ఆత్మ నుంచి సందేశాలు స్పష్టంగా తెలుస్తూ ఉంటాయి, వాటినే అంతరాత్మ ప్రబోధాలు అంటారు.

చేయవలసింది చేస్తున్నప్పుడు చాలా హుషారుగా ఉంటుంది, లోపల తెలియని ఆత్మానందంతో పొంగిపోతూ ఉంటారు. అదే ఆత్మకు నష్టం కలిగించే,

వారి ప్రణాళికకు భిన్నంగా ఏ పని చేస్తున్నా ఆత్మ హెచ్చరిక చేస్తూ ఉంటుంది. అలా తెలుస్తున్నప్పుడు ఇంక అటు వెళ్ళరు, ఆ పని చెయ్యరు, అనుకున్న ప్రకారమే చేస్తూ ఉంటారు, సాధిస్తారు. అనుకున్న దానికంటే ఇంకా ఎక్కువగా కూడా చేస్తారు, బోనస్ పాయింట్లు కూడా సంపాదించు కుంటారు.

అందుచేత పైకివెళ్ళాక ఆశ్చర్యపోవల్సింది ఏమీ లేదు, చేయవలసింది చేస్తారు, సాధించవలసింది సాధిస్తారు, పొందవలసింది పొందుతారు కాబట్టి, ఆశ్చర్యపోయేది ఏమి ఉంటుంది?


## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

అలాగే ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే!

## “సత్యం కోసం వచ్చిన వాళ్ళం ఆ సత్యాన్ని తెలుసుకోకుండా వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం”

మనం అంతకు ముందు జన్మ ల్లో సత్యం తెలుసుకోవడానికి వచ్చి సత్యాన్ని తెలుసుకోకుండా జీవించాం. సత్యం అంటే ఏమిటో తెలుసుకోలేదు, సత్యంలో జీవించలేదు.

కానీ సత్యం అంటే ఆత్మ. సత్య సాక్షాత్కారం కోసం అంటే ఆత్మ సాక్షాత్కారం కోసం వచ్చాము, కాని వచ్చింది ఒక దానికోసం, చేసింది ఇంకొకటి అదే ఆశ్చర్యం.

ఎందుచేతనంటే ఈ మాయా ప్రపంచంలో సత్యాన్ని వదిలి పెట్టి అన్నిటికీ ప్రాముఖ్యం ఇస్తున్నాం. విచిత్రం ఏమిటంటే ఆత్మ తప్ప అన్నీ అసత్యమే.

భూమి మీద అసత్యమైనవే సత్యంగా అనిపిస్తూ ఉంటాయి, అవే ముఖ్యంగా కనిపిస్తూ ఉంటాయి. కాని ఆత్మే సత్యం, అదే శాశ్వతం. కానీ శరీరం శాశ్వతం అనుకుంటాం, కుటుంబ సభ్యులు శాశ్వతం అనుకుంటాం, ధనము, సంపదలు శాశ్వతం అనుకుంటాం, ఈ భోగాలు, సుఖాలు శాశ్వతం అనుకుంటాం, ఈ పదవులు, బిరుదులు ఇవన్నీ శాశ్వతం అనుకుంటాం. వాటి కోసమే జీవితమంతా ప్రాకులాడతాం, ప్రయత్నిస్తాం, కష్టపడతాం, ఎన్నో సమకూర్చుకుంటాం.

అవేవో శాశ్వతంగా ఉంటాయి అనుకుంటూ సంపాదించిన బంగారాలు, డబ్బు జాగ్రత్తగా భూమిలో, ఇంకా ఎన్నో ప్రదేశాల్లో కప్పెట్టే వాళ్ళు కూడా ఉంటారు. అలాంటివన్నీ ఇప్పుడు తవ్వి బయటకి తీస్తున్నారు. అరే ఇలా డబ్బు వాడుకోకుండా కప్పెట్టేసారు ఏమిటి? అనుకుంటాం. కాని వాడు అవి శాశ్వతం అనుకున్నాడు పాపం.

ఆ మధ్య తిరుమలలో పని చేసే ఒక ఎంప్లాయి చనిపోయాడు.

ఆయనకి భార్య, పిల్లలు, ఎవరూ లేరు ఒక్కడే ఉంటాడు. చనిపోయాక ఆ ఇంట్లో ఓపెన్ చేసి చూస్తే లక్షలు కాదు కోట్ల డబ్బు ఉంది. అన్నీ సంపాదించాడు, ఎందుకో తెలియదు అలా ఇంట్లో ఉంచేసాడు అంతే. అలా వాటి కోసం వచ్చినట్టుగా జీవితమంతా వాటికే ప్రాముఖ్యం ఇచ్చాడు.

అలా కుటుంబ సభ్యులకి, భార్యకి, భర్తకి, ధనానికి తన సంపదలకి, పదవులకి, పేరు ప్రఖ్యాతులకి, గొప్పలకి ప్రముఖ్యం ఇస్తారు. చనిపోతే ఒక్కటీ ఉండదు, సత్యం ఒక్కటే ఉంటుంది. ఆ సత్యం తెలుసుకోవాలని, ఆ సత్యాన్ని అనుభవంలోకి తెచ్చుకోవాలని, ఆ సత్యంలో జీవించాలని, ఆ సత్యం అనుభూతి చెందాలని భూమిమీదకు వచ్చి ఏదేదో చేసేసి, ఏదో చేశానని గొప్పగా భావించి చివరికి వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం.

పైకి వెళ్ళాక అసలు నేను ఎందుకు వచ్చాను? ఏం చేశాను? ఎంత తెలివి తక్కువ పని చేశాను అని ఎంతో బాధపడతారు.

ఆత్మలమైన మనము ఆత్మను తెలుసుకోవడానికే ఈ జీవితం తీసుకున్నాం, అసలు జీవిత లక్ష్యమే అది. పూర్ణాత్మ నుంచి వచ్చిన మనం పూర్ణాత్మ స్థాయికి ఎదగడం కోసమే, అది తెలుసుకోవడం కోసమే భూమిమీదకి వచ్చి దేహం తీసుకున్నాం. కానీ అది ఒక్కటి తప్ప అన్నీ చేస్తాం, ఇదే చాలా విచిత్రం. అందుకే రమణ మహర్షి అసలు నువ్వెవరో తెలుసుకో అనేవారు. కాని అందరూ అది తప్ప అన్నీ చేస్తారు.

సత్యము అంటే ఆత్మ అని అందరికీ తెలుసు. అది అనుభవంలోకి తెచ్చుకోవాలి అంటే నువ్వు ఆత్మగా జీవించాలి, ఆత్మకు ప్రాముఖ్యం ఇవ్వాలి. ఆత్మ కాని దానికి అసలు విలువ ఇవ్వకూడదు.

ఆ రకంగా నువ్వు జీవించిన రోజున సత్యం అనుభవంలోకి ఆటోమేటిక్ గా వస్తుంది. మామేడంకు, నాకు పత్రిగారు పరిచయం అయ్యాక ఇది అర్థమైంది, అప్పటినుంచి మా జీవితమే మారిపోయింది.

ఆమె, నేను దేహం అన్నట్టుగా జీవించే వాళ్ళం, కానీ పత్రిగారి పరిచయం తర్వాత ఆత్మ అన్నట్టుగా జీవించడం మొదలుపెట్టాం. మెల్లి మెల్లిగా తెలుసుకునే కొద్దీ ఇంకా ఆ రకంగా జీవిస్తున్నాం.

అందుచేత ఇవన్నీ తెలుసుకోవాలి. సత్యం కోసం భూమి మీదకి వచ్చిన వాళ్ళం, ఆ సత్యాన్ని తెలుసుకోకుండా వెళ్ళిపోతే, పైకి వెళ్ళాక మళ్లీ దొబ్బులు పడతాయి. ఎవరైనా చనిపోయిన తర్వాత ప్రశంసలు పొందాలి కాని విమర్శలు కాదు.

బాగా చేసుకొచ్చావు నాయనా, అనుకున్న దానికంటే బాగా చేశావు, ఏం చేయాలో అది చేశావు, ఏం సాధించాలో అది సాధించావు, అనే ప్రశంసలు పొందగలిగితే భూమ్మీద మీరు జీవితంలో సక్సెస్ అయినట్టు లెక్క, మిమ్మల్ని చూసి ఎవరూ ఆశ్చర్యపోరు.

అందుచేత మీరు జీవించిన విధానం చనిపోయాక ఆశ్చర్యం కలిగించకూడదు. ఏమిటి ఇలా జీవించాను? ఇలాంటి పనులు చేసుకొచ్చాను అని అనుకోకూడదు. ఆ స్థితికి ఎదగాలి మీరు. అప్పుడు భూమ్మీద మీరు సక్సెస్ అయినట్టు.

ఇక్కడ ఎన్ని అవార్డులు సంపాదించినా, ఎన్ని కోట్లు సంపాదించినా, ప్యాలస్ లో ఉన్నా, ఏసీలో పడుకున్నా పైన లెక్క లేదు. ఎందుకు వచ్చావో అది చేశావా లేదా? అన్నదే లెక్క. ఎందుచేతనంటే సంపాదించినవన్నీ ఇక్కడే ఉండిపోతాయి, ఒక్కటి రాదు.

అసలు మీరు చూడండి 100 ఏళ్ల క్రితం ఉన్న ఒక ప్రదేశాన్ని ఇప్పుడు చూస్తే అసలు ఆ ఊళ్ళూ ఉండవు, ఆ గ్రామాలు ఉండవు, ఆ పట్టణాలు ఉండవు. అదే 200 సంవత్సరాలు వెనక్కి వెళ్తే ఏమీ కనిపించవు. ఇంకో 500 సంవత్సరాలు దాటితే ఇప్పుడు ఉన్నవి కూడా ఏమీ ఉండవు. ఎప్పటికప్పుడు లేటెస్ట్ లేటెస్ట్ అంటూ ఉంటారు. పాతవి పోతూ ఉంటాయి,

వాటి మీద వ్యామోహం ఉండదు, కొత్త వాటి మీద వ్యామోహం వస్తుంది.

పోనీ అది కొత్తగా ఉంటుందా? మీ జీవితం నడుస్తూ ఉండగానే అవన్నీ పాతవి అయిపోతాయి, ఎంతో మారిపోతూ ఉంటాయి, ఆశ్చర్యం కలుగుతూ ఉంటుంది. అలా మారిపోయేవన్నీ పట్టుకుంటున్నాం, అవే గొప్పవనుకుంటున్నాం. కాని మారిపోయేవి గొప్పవి కాదు, శాశ్వతమైనటువంటి ఆత్మ అంటే సత్యం గొప్పదని తెలుసుకోవాలి, ఆ సత్యంలో జీవించాలి. ఆ సత్యాన్ని పట్టుకునే మార్గమే పత్రి గారు మనకందించిన ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం.

విచిత్రం ఏమిటంటే? సత్యం గురించి ఎంత వివరించి చెప్పినా కూడా ఈ మాయా ప్రభావంతో అసత్యాన్నే సత్యం అనుకుంటారు, ఇది చాలా విచిత్రం. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందంటే మనం ఆత్మ గురించి చెపుతూ, ఆత్మను ఆశ్రయించే మార్గమైన "శ్వాస మీద ధ్యాస" చెప్తూ ఉంటే అసత్యమైన మ్యూజిక్ కరెక్ట్ అంటారు.

అది వాళ్ళకి అర్థమయ్యేటట్టు చెప్పాలి అని అనుకున్నా అర్థం చేసుకునే పరిస్థితి వాళ్ళ దగ్గర లేదు. ఆ రూట్లో వాళ్ళు ఆలోచించరు! వీడియోలు పెట్టినా వాళ్ళకి అర్థం కావట్లేదు. పుస్తకాలు విపులంగా వ్రాసి ఇచ్చినా చదవరు, మళ్ళీ మేము చాలా సీనియర్ మాస్టర్లు అంటారు. సీనియర్ మాస్టర్ల పరిస్థితే అలా ఉంటే సామాన్యమైన ధ్యానులకి ఏం అర్థమవుతుంది చెప్పండి.

సత్యాన్ని తెలుసుకోవడం అంత తేలికేమీ కాదు. మాయ ఎంతో బలమైంది, కానీ ఎవరైతే ఇంత కఠినమైన మాయా ప్రభావం ఉన్నా చలించకుండా సత్యాన్నే ఆశ్రయిస్తారో, సత్యంలోనే జీవిస్తారో, సత్యాన్నే చెప్తారో వారు భూమిమీద చాలా గొప్పవారు, ఇంక వారిని మించినోళ్ళు ఎవరూ వుండరు.

మీరు సత్యాన్ని అవగాహన చేసుకుంటే ఎవరు ఎన్ని అన్నా లెక్క

చేయరు, కాంప్రమైజ్ అవ్వరు. దేనికోసం వచ్చారో ఆ సత్యం కోసమే జీవిస్తారు, దాన్నే అనుభవంలోకి తెచ్చుకుంటారు, పైకి వెళ్ళిన తర్వాత ఎంతో గొప్ప స్థితికి చేరుకుంటారు.

సత్యాన్నంత గట్టిగా పట్టుకున్నారు అంటే మీరు ఇంచుమించు ఆఖరి జన్మలోకి వచ్చినట్టే లెక్క, గమ్యానికి అతి చేరువులో ఉన్నట్టే లెక్క. ఎలాంటి జీవితాలు జీవిస్తున్నా సరే! డబ్బు ఉండనివ్వండి, లేకపోనివ్వండి, స్త్రీ అవ్వనివ్వండి, పురుషుడు అవ్వనివ్వండి, ఏమవ్వనివ్వండి, ఆ స్థితికి చేరి పోయారు.

మనమంతా కూడా సత్యం కోసం వచ్చిన వాళ్ళం, అది తెలుసుకుని, ఆ రకంగా జీవిస్తున్నాం.

**తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే**

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

పత్రిగారు చెప్పిన మరొక విషయం

## "ఆనందంగా జీవించడం కోసం వచ్చిన వాళ్ళం ఆనందం వదిలిపెట్టి ఏడిపిస్తూ, ఏడుస్తూ వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం".

పత్రి గారు చెప్పిన విషయాలు ఏవైనా సరే మీకు బాగా అర్థమవ్వాలి అంటే ముందు మీరు "నేను ఆత్మను" అన్న విషయం నిర్ధారణ చేసుకుని వినాలి.

ఎందుచేతనంటే నేను ఆత్మను అని మీరు తెలుసుకున్నప్పుడు నేను పరలోకం నుంచి ఈ భూలోకానికి వచ్చి ఈ దేహం తీసుకున్నాను అన్నది అర్థమవుతుంది.

మరి మీరంతా కూడా ఆ పరలోకంలోనే ఈ భూలోకానికి వచ్చి ఏవేవో చేయాలనుకుంటారు, సాధించాలనుకుంటారు. ఆత్మకు లాభం కలిగించే పనులు చేయాలనుకుంటారు, ఆత్మను గొప్ప లోకాలకి చేర్చాలి అనుకుంటారు.

కానీ మీరు ఎంచుకున్న కర్మలను బట్టి ఎలాంటి జన్మ తీసుకోవాలో దానికి అనుగుణంగా జన్మ తీసుకుంటారు. తీసుకోవడమే కాదు ఇంకా భూమి మీదకి వెళ్ళిన తర్వాత ఆనందంగా జీవించాలని అనుకుంటారు. అందరినీ ఆనందింపచేస్తూ మీరు కూడా ఆనందంగా ఉండాలని అనుకుంటారు. కానీ భూమి మీదకి వచ్చిన తర్వాత ఇవన్నీ మర్చిపోతారు.

ఏ కుటుంబంలో జన్మిస్తారో ఆ కుటుంబానికి చెందిన వాడిని అనుకుంటారు. స్త్రీ శరీరం తీసుకుంటే స్త్రీ అనుకుంటారు, పురుష శరీరం తీసుకుంటే పురుషుడు అనుకుంటారు. ఏ కులంలో పుడితే ఆ కులం నాది అనుకుంటారు. ఏ దేశంలో పుడితే ఆ దేశం వాడిని అనుకుంటారు. ఇక్కడ అందరూ ఏది చేస్తే అదే చేయాలనుకుంటారు.

చుట్టూ అంతా మాంసాహారులు అయితే మనమూ మీరూ మాంసం తినే బ్రతకాలి, ఆ మాంసం తింటూ ఎంజాయ్ చేయాలి అనుకుంటారు.

మరి ఆ మాంసం తినాలి అంటే ఆ కోళ్ళను, మేకలను, రొయ్యలను, పీతలను, ఆ గొర్రెలను ఆవులను చంపుతూ, వాటి కాళ్ళు నరుకుతూ వాటిని కోస్తూ, వాటిని ఏడిపిస్తూ ఉంటారు.

మీరు తినే దాని మీదే దృష్టి ఉంటుంది కానీ అవి ఏడ్చినా మీకు బాధ ఉండదు. బాగా తిన్నామా? లేదా? అన్నదే చూసుకుంటారు. అలా చేయడం వల్ల దాని ఫలితంగా కష్టాలు వస్తాయి, ఘోరమైన రోగాలు వస్తాయి, అవి తట్టుకోలేక ఏడుస్తూ ఉంటారు. ముందు వాటిని ఏడిపిస్తారు తర్వాత మీరు ఏడుస్తూ ఉంటారు.

పత్రిగారు చెప్పిన మరొక ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే?

**"ఆనందంగా జీవించడం కోసం వచ్చిన వాళ్ళం ఆనందం వదిలిపెట్టి ఏడిపిస్తూ, ఏడుస్తూ వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం"**

ఇదంతా అజ్ఞానంలో ఉండడం వల్ల జరుగుతుంది. ఈ దేహం నేను అని భావించడమే అజ్ఞానం, నేను ఆత్మ అన్నది తెలియకపోవడమే అజ్ఞానం. ఆ రకంగా జీవించడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయి.

నిజంగా జ్ఞానం ఉన్నవారైతే, నేను ఆత్మ అని అవగాహన ఉన్నవారైతే అంతా ఒకటే అందరూ ఆత్మలే, ఆత్మలన్నీ సమానమే అంతా నేనే అన్న విషయం తెలుసుకున్నప్పుడు ఇలాంటి పనులు చేయరు, అందరికీ ఎంతో కొంత లాభం కలిగించే పనులు చేస్తారు. దాని ఫలితంగా జీవితంలో ఆనందంగా జీవిస్తారు, అలాగే నిష్క్రమిస్తారు.

నిజంగా ఆనందంగా జీవించడం అన్నది కానీ, ఏడుస్తూ జీవించడం అన్నది కానీ అంతా మీ చేతుల్లోనే ఉంది. జ్ఞానం సంపాదించుకుని ఏది చేయాలో తెలుసుకుంటే ఆనందంగానే జీవిస్తారు. అది తెలుసుకోకపోవడం వల్ల జ్ఞానం పొందకపోవడం వల్ల  ఏడుస్తూ, ఏడిపిస్తూ జీవించి అలాగే నిష్క్రమిస్తారు.

పత్రీజీ ఏమన్నారంటే!

## "చావు అనేది ఆశ్చర్యకరమైన విషయం కాదు"

చాలామంది ఏమనుకుంటారంటే? నిన్నటి దాకా ఉన్నాడు సడన్‌గా ఇవ్వాళ వెళ్ళిపోయాడు ఎంత ఆశ్చర్యం అంటారు. కానీ పత్రి గారు ఈ చావు అనేది అసలు ఆశ్చర్యకరమైన విషయం కాదు అన్నారు.

ఎందుచేతనంటే మనమంతా దేవుళ్ళం. మరి మనమంతా దేవుళ్ళం అని అన్నామంటే ప్రతి ఒక్కరికీ ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. నేను దేవుడినేంటి? అని నమ్మరు, ఒప్పుకోరు. నేను స్త్రీని, నేను పురుషుడిని, నాది ఈ కులం, నాది ఆ కులం, నాది ఈ ఊరు, నాది ఆ ఊరు అంటారు కానీ దేవుడు అంటే ఆశ్చర్యపోతారు. కానీ ఇది సత్యం, ప్రతి ఒక్కళ్ళము దేవుళ్ళమే.

ఎవరైనా సరే చివరికి నేనే ఆ బ్రహ్మను, "అహం బ్రహ్మోస్మి" అన్న సత్యం తెలుసుకుంటారు. ఆత్మ సాక్షాత్కారం పొందాలి అనే ప్రయత్నం మొదలు పెడతారు. ముందు ఈ దుఃఖంలో నుంచి బయట పడాలి అంటే!" నేనే దేవుడ్ని" అని తెలుసుకోవాలి. అదే ఆత్మ సాక్షాత్కారం.

నువ్వు మానవుడవై ఉండి దేవుడు వేరే అయితే ఆయన్ని నువ్వు చూస్తావు. ఆ దేవుడు నువ్వే అయినప్పుడు ఎలా చూస్తావు? ఏ దేవుడి కోసం నేను తపన పడుతున్నానో ఆ దేవుడు నేనే అన్న విషయం తెలుసుకుంటే అదే ఆత్మ సాక్షాత్కారం.

మనకి సినిమాలో ఈ జీవుడు దేవుడిలో కలిసిపోతారు అన్నట్టుగా చూపిస్తారు. వీళ్ళ నుంచి ఒక జ్యోతి వచ్చి ఆ జ్యోతి మెల్లిగా ఎగురుకుంటూ ఆ దేవుడిలో కలిసిపోతుంది. మరి అది చూసి వీడు ఆ దేవుడిలో ఐక్యమైపోతాడు అనుకుంటారు.

కానీ వీడు వెళ్లి దేవుడిలో ఐక్యమైపోవడం కాదు, నేనే ఆ దేవుడ్ని అని తెలుసుకోవాలి, దాన్నే జీవ బ్రహ్మైక్యం అంటారు. అప్పటిదాకా జీవుడు

వేరు, దేవుడు వేరు అని అనుకున్నాడు కానీ ఈ సాధన పరాకాష్టకు వెళ్ళాక జీవుడూ, దేవుడూ వేరు కాదు ఈ జీవుడే ఆ దేవుడు అన్నది అవగాహన చేసుకున్నాక ఆశ్చర్యపోతాడు.

అలా ఆశ్చర్యం చెందడమే ' జీవ బ్రహ్మైక్యం'. ఇవన్నీ మీకు కఠోపనిషత్తులో వస్తాయి. ఇటువంటివన్నీ చదువుతూ ఉంటే నిజంగా ఇంకా ఆసక్తి పెరుగుతుంది, ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. ఈ సాధన మీద ఇంకా శ్రద్ధ పెరుగుతుంది.

ఇలా ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకున్నప్పుడు సృష్టి ఎంత గొప్పది! ఆ సృష్టిని సృష్టి చేసిన సృష్టికర్త పరబ్రహ్మ ఇంకెంత గొప్పవాడు! అంతటి గొప్పవాడైనటువంటి ఆ పరబ్రహ్మను ఆశ్రయించే ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తున్న మనమంతా ఎంత అదృష్టవంతులం! అన్నది అర్థమయితే ఈ సాధన మీరు వదలమన్నా వదలరు, మిగతా వాళ్ళ గురించి మీరు పట్టించుకోరు.

అందుచేత పత్రి గారు చావు అనేది ఆశ్చర్యకరమైన విషయం కాదు అన్నారు. ఎందుచేతనంటే ఈ మానవ దేహం ధరించినటువంటి ఆత్మలమైన మనము అంటే దైవాలమైన మనం భూమి మీద ఏం చేయాలి? ఏం సాధించాలి? ఏం పొందాలి? అని ఒక ప్రణాళిక వేసుకుని వచ్చి, తీరా ఇక్కడకి వచ్చిన తర్వాత  అవన్నీ మర్చిపోయి అనుకున్నవి మానేసి విరుద్ధమైనవన్నీ చేసి జీవితాన్ని కష్టాల పాలు చేసుకుంటారు. చెయ్యకూడని పనులు చేసి ఇవ్వబడిన సమయమంతా వృధా చేసుకుంటారు. ఏదో కొద్ది పాటి ధనాన్ని సంపాదించడం కోసం జీవితమంతా వెచ్చిస్తున్నారు.

వ్యాపారాలు చేస్తూ, కాలక్షేపం చేస్తూ  విందులూ, వినోదాల్లో పాల్గొంటూ చేయవలసింది మానేసి ఎన్నో జన్మలు ఎత్తుతాము! ఇది ఆశ్చర్యం కాకపోతే ఇంకేంటి! పైకి వెళ్ళాక తెలుస్తుంది ఆహా రాత్రీ, పగలు నా కూడా

రాని వాటికోసం కష్టపడ్డానే ఎంత తెలివి తక్కువ పని చేసాను అని ఆశ్చర్యపోతారు.

అంతే కాదు నేను హాయిగా బ్రతికితే చాలు, నా ప్రక్కవాడిని చంపి అయినా నేను బ్రతికితే చాలు అనుకోవడమే దుర్భరమైన విషయం. ప్రస్తుతం మానవాళి అంతా అలాగే ఉంది.

గుర్తుపెట్టుకోండి ఎందుకోసం మనం వచ్చారో ఆఖరి శ్వాస వరకు ఆ పని చేస్తూ ఉండడమే అన్నిటికంటే ఉన్నతమైన విషయం. ప్రక్కవాళ్ళతో కంపేర్ చేసుకోకండి. మీరు చేయవలసింది ఏంటో తెలుసుకొని అది చేయడానికి ప్రయత్నించండి. చేయవలసింది ఆత్మకు లాభించే పనులు, చేస్తున్నది మీరు కానీ దేహానికి లాభించే పనులు. ఎంత విచిత్రమో చూడండి, అందుచేత పూర్తిగా దేహం అనే భావంతో ఉండొద్దు, నేను ఆత్మ అన్నది తెలుసుకోండి.


## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address : www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.
b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.
c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.
d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.
e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.
5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ధ్యాన యజ్ఞంలో రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

పత్రీజీ చెప్పిన మరొక విషయం

**"మానవుడు ఆనందంగా జీవించడం కోసం భూమ్మీదకు వచ్చి ఇక్కడ కోళ్ళను, మేకలను, చేపలను చంపి బ్రతకడమే ఆశ్చర్యకరమైన విషయం, రక్తపాతం చేయడమే ఆశ్చర్యకరమైన విషయం".**

ఎందుచేతనంటే పైకి వెళ్ళినప్పుడు ఆ ఊర్ధ్వలోకవాసులు కౌన్సిలింగ్లు చేస్తారు. భూమ్మీద అంతకుముందు వాడు చేసిన తప్పులన్నిటిని చూపిస్తారు. ఇలాంటి పనులు చేసి నువ్వు జీవితాన్ని నాశనం చేసుకున్నావు దానివల్లే ఇన్ని కష్టాలు తెచ్చుకున్నావు, ఆనందంగా జీవించడానికి వెళ్ళి దుఃఖపడుతూ నిష్క్రమించావు, ఇంక ఇలాంటి పని చేయకు అని చెప్తారు. ఎన్నో రకాలుగా వాడికి కలిగే నష్టాలన్నీ చెప్తారు.

అక్కడ అన్నింటికీ ఊకొడతారు. అవన్నీ మర్చిపోయానండి. ఇంక ఈసారి చేయను అవకాశం ఇవ్వండి అంటారు. మొత్తం మీద వాళ్ళు అవకాశం ఇస్తారు. అప్పుడు నిర్ణయించుకుంటారు ఇంక ఈసారి వెళ్ళినప్పుడు వేటినీ బాధించను, అన్నిటిని ఆనందంగా జీవించనిస్తాను, నేను ఆనందంగా జీవిస్తాను అని.

కానీ అవన్నీ మర్చిపోయి ఇక్కడ కోళ్ళను, మేకలను, చేపలను చంపి బ్రతుకుతూ ఉంటారు. మరి ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం అంటారు పత్రిగారు.

చాలామంది అమ్మవారి పేరు చెప్పి ఎన్నో బలులు ఇస్తుంటే రక్తం పారుతూ ఉంటుంది. అన్ని జీవులని చంపుతూ ఉంటారు, ఎంతో దారుణాతి దారుణంగా చంపి, వాటిని వండుకుని తింటూ ఉంటారు. నేను హాయిగా బ్రతికితే చాలు అనే అభిప్రాయంలోనే ఉంటారు. ఇదే ఆశ్చర్యకరమైన విషయం అని పత్రి గారు చెప్తారు, ఇదే చాలా దుర్భరమైన విషయం అన్నారు.

ప్రస్తుతం మానవాళి అంతా అలాగే ఉంది. కానీ ఒక మహాత్ముడైన

వాడు పూర్ణమైన వ్యక్తి ఎందుకోసం వచ్చాడో ఆఖరి శ్వాస వరకు ఆ పని చేయడమే ఉన్నతమైన విషయం అన్నారు. ఇప్పుడు మనమంతా అదే పని చేస్తున్నాము.

ఇంకా ఏమి తెలుసుకోవాలంటే? " నేను నా శక్తి యుక్తులన్నీ పణంగా పెట్టాను, నా పని సంపూర్ణంగా చేశాను అని నీవు నీ అంతిమ క్షణాల్లో అనుకోగలగాలి".

అంతేకానీ చేయవలసింది చేయకండా, ఏదేదో చేసి ఆఖరి రోజుల్లో, అంతిమ క్షణాల్లో నేను ఇది చేసి ఉంటే బాగుండేది! అది చేసి ఉంటే బాగుండేది! అనేటటువంటి బాధ ఉండకూడదు. అలా మీరు బాధ పడిన రోజున మీరు చాలా నష్టపోయినట్టే! జీవితాన్ని వృధా చేసుకున్నట్టే! వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకున్నట్టే!

చాలామంది ఎవరినైనా బాధించినా, ఎవరికైనా కష్టం కలిగించినా, ఇంకెవరికైనా నష్టం కలిగించినా వాళ్ళని నరకానికి గురి చేసినా, ఆఖరి క్షణాల్లో అయ్యో ఇలా చేయకుండా ఉండాల్సింది, ఎందుకు ఆ రకంగా ప్రవర్తించాను అని చాలా బాధపడతారు, రాక్షసుడు లాంటి వాడు కూడా బాధపడతాడు.

పత్రిగారు చెప్పినటువంటి ఈ సందేశం నా జీవితంలో ప్రాక్టికల్ గా నేను గమనించాను. సాధారణంగా ఎక్కడున్నా రాజకీయాల్లో ఒకడంటే ఒకడికి పడదు. గొడవలు ఉంటాయి, కక్ష తీర్చుకునే ప్రయత్నాలు చేస్తారు. నేను యవ్వనంలో ఉన్నప్పుడు ఎప్పుడూ మా సరిహద్దుల్లో గొడవ పడే ఒకాయన, ఇబ్బంది పెట్టే ఆయన చివరి దశకు వచ్చాడు. అతడ్ని రిక్షాలో హాస్పిటల్కి తీసుకెళ్తున్నారు.

మా రైస్ మిల్లు ప్రక్కనుంచి వెళ్తూ ఆపు చేసి నన్ను పిలిచి, నిన్ను అనవసరంగా ఇబ్బంది పెట్టానురా అలా చేయకుండా ఉండవలసింది అన్నాడు.

అలా ఎవరైనా చేసేటప్పుడు బాగానే చేసేస్తారు, కానీ తర్వాత ఆ రకమైనటువంటి బాధ అనుభవిస్తారు. చేసిన వాడికే అది తప్పు అనిపించినప్పుడు, సృష్టిలో అది ఎంత తప్పు అవుతుంది చెప్పండి!

ఎటువంటి వాడైనా సరే అహంకారం వల్ల, గర్వం వల్ల తాను చేసిన తప్పుని అంగీకరించడు, కానీ ఆఖరి క్షణాల్లో పశ్చాత్తాప పడతాడు.

అందుచేత వెళ్ళిపోయేటప్పుడు గుర్తించడం కాదు, జీవించి ఉన్నప్పుడే ఇవన్నీ తెలుసుకోవాలి. ఇతరుల పట్ల మీ ప్రవర్తన గురించి ఆలోచించు కోవాలి. అది ఎవరితో అయినా అవ్వనివ్వండి, భార్యతో అయినా, భర్తతో అయినా, తల్లితో అయినా, తండ్రితో అయినా, ఇరుగు పొరుగువారితోనైనా, స్నేహితులతో అయినా మీ ప్రవర్తన సృష్టి విరుద్ధంగా ఉన్నప్పుడు అనవసరంగా చేశానే అని ఖచ్చితంగా ఆఖరి క్షణాల్లోనైనా బాధ కలుగుతుంది.

ఇక మరీ రాక్షస ప్రవర్తన కలిగి ఉన్న వారికి, అహంకారంతో ఉండిపోయిన వారికి రియలైజేషన్ లేకపోతే లేకపోవచ్చు, కానీ పైకి వెళ్ళాక అర్థమవుతుంది.

అందుచేత ఆఖరి క్షణాల్లో నువ్వు చేసిన పనులకి నువ్వు గర్వంగా భూమిమీద నుంచి నిష్క్రమించగలగాలి. దానికి నువ్వు దీక్షగా ధ్యానం చేస్తూ, ఈ ధ్యానాన్ని అందరికీ చెప్తూ ఉంటే నీ జన్మ సఫలం అవుతుంది. ఎందుచేతనంటే నువ్వు ఆత్మవి, ఆత్మ అయిన నువ్వు భూమి మీదకి వచ్చి దేహం తీసుకున్నావు. నువ్వు పని చేసినా, చేయకపోయినా మొత్తం మీద నువ్వు ఈ దేహాన్ని వదలాలి. వదిలే ముందు ఆత్మకు లాభం కలిగించే పనులు నువ్వు చేసి ఉన్నట్లయితే నువ్వు చాలా గర్వంగా, తృప్తిగా నిష్క్రమిస్తావు.

మీరు చేసింది లోకంలో ఉన్నవారు గుర్తించకపోయినా లోకేశుడు గుర్తిస్తాడు. లోకేశుడు ఎక్కడో లేడండి, మీ శరీరంలో ఉన్న ఆత్మే లోకేశుడు, ఆయన గుర్తిస్తాడు.

అందుచేత పత్రి గారు ఏమన్నారంటే? నీ జన్మ ప్రణాళికను నువ్వు ప్రతి క్షణం గుర్తు చేసుకుంటూ ఉండాలి, మర్చిపోకూడదు. అప్పుడే పనికి రాని పనులకు నీ సమయాన్ని వృథా చేయవు. ఇప్పుడు ఎంతో మంది ఆత్మకు లాభించే పనులు చేయగలిగి కూడా సెల్ చూస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు, అందులో లీనమైపోతున్నారు.

అందుచేత నీ జన్మ ప్రణాళికని గుర్తుంచుకోవాలి. నువ్వు ఆత్మవు, నువ్వు ఇది సాధించడానికి భూమి మీదకి వచ్చావు, ఏ క్షణమైనా నీకు పిలుపు రావచ్చు. పత్రి గారు 2095 దాకా నేను ఉంటాను అన్నారు. ఎన్నో సార్లు, ఎన్నో చోట్లు పబ్లిక్ గానే చెప్పారు, కానీ పైనుంచి పిలుపు వచ్చింది, వెళ్ళవలసి వచ్చింది.

మనకి పత్రి గారు చెప్పారు పైన ఒక ప్రభుత్వం ఉంది, ఇక్కడ అన్నీ అక్కడ నిర్ణయాల ప్రకారమే జరుగుతూ ఉంటాయి అని. అందుచేత ఏది జరిగినా పై నిర్ణయం ప్రకారమే జరుగుతాయి.

అందుచేత ఏ క్షణమైనా సరే నీకు పిలుపు రావచ్చు, ఇది గుర్తుపెట్టుకోవాలి. ఆయన చేయవలసినదంతా చేసేసారు, ఇంకా బోనస్ అంటే ఇంకా ఎక్స్ట్రా చేసారు. అందుచేత ఆయన చేసింది సరిపోతుందని, పైనుంచి పిలుపు వచ్చింది.

ఆయన ఇంకా ఏమన్నారంటే?

## "నువ్వు ఇక్కడ కాకతాళీయంగా పుట్టడం లేదు"

అంటే మనమంతా ఊరికే ఏదో యధాలాపంగా పుట్టామనుకుంటున్నాం. ఏమీ కాదు. ఎందుచేతనంటే! ఆ పైన జరిగింది మర్చిపోవడం వల్ల, అవి గుర్తుకు రాకపోవడం వల్ల ఏమీ అర్థం కావట్లేదు మీకు. ఏదైతే కనిపిస్తుందో దాన్ని బట్టి మీరు నడుచుకుంటున్నారు, దాన్ని బట్టి జీవిస్తున్నారు.

కానీ కనిపించని జీవితం ఒకటి ఉంది, ఆ కనిపించని జీవితంలో నిర్ణయించుకున్న ప్రకారమే ఈ కనబడే జీవితం ఉంటుంది అన్నది ఎప్పుడూ తెలుసుకోవాలి.

అందుచేత ఇక్కడ మీరు కాకతాళీయంగా పుట్టలేదు, ఇక్కడికి రాలేదు. ఎందుచేతనంటే మీరు ఎన్నో జన్మలు తీసుకుంటారు, ప్రతి జన్మకు ఒక గొప్ప లక్ష్య కారణం అంటే ప్రణాళిక ఉంటుంది, ఊరికే సరదాగా రాలేదు. మీరు ఒక ప్రణాళికతో వచ్చారు, అక్కడ అన్నీ నిర్ణయించుకుని వచ్చారు. అవి మర్చిపోయి నా ఆరోగ్యం ఇంకా బాగుంటే బాగుండును, నేను ఇంకా డబ్బు సంపాదిస్తే బాగుండును, నేను ఇంకా ఆ దేశాలు తిరిగితే బాగుండును, పెద్ద కారు కొనుక్కొని కార్లో తిరిగితే బాగుండును, అందరి కంటే గొప్పగా ఉంటే బాగుండును అనేటటువంటి ఆలోచనతో ఉంటారు. అలా ఎంతో మంది ఎన్నో కోరికలతో పత్రిగారి దగ్గరికి వచ్చేవారు.

పత్రి గారు అంత గొప్ప జ్ఞానం ఇస్తూ ఉంటే నేను ఆశ్చర్య పోయేవాడిని. మనం ఎంతో అదృష్టవంతులం, అందుకే ఇంత గొప్ప గురువుని ఆశ్రయించగలిగాం, ఆయన దగ్గర ఇంత గొప్ప జ్ఞానం పొందగలుగుతున్నాం, సృష్టి రహస్యాలు అన్నీ తెలుసుకోగలుగుతున్నాం, మనం ఎవరమో

తెలుసుకున్నాం, ఏం చేయాలో తెలుసుకున్నాం.

పత్రి గారిని అనుసరిస్తూ ఉండడం వల్ల ఇవన్నీ మనకి తృప్తిని కలిగిస్తున్నాయి. ఆయన పట్ల అంత ఆసక్తి, శ్రద్ధ చూపించడం వల్లే నేను ఈ స్థాయికి రాగలిగాను .

కానీ అందరూ జ్ఞానం కోసం రాలేదు. ఎన్నో కోరికలతో పత్రిగారి దగ్గరికి వచ్చేవారు. ధ్యానం చేసేవారు, శాకాహారులుగా మారారు కానీ వారికి భౌతికమైన కోరికలు పూర్తిగా నెరవేరేవి కావు, వాళ్ళు అనుకున్నవి పూర్తిగా జరిగేవి కావు. ఏంటి ఎన్నాళ్ళు ఉన్నా జీవితం అలాగే ఉంది అనే అసంతృప్తి వాళ్ళలో ఉండేది. ఈయన్ని పట్టుకుంటే ఇంతే! అస్తమానూ కళ్ళు మూసుకుని ఏం కూర్చుంటాం అని వాళ్ళు రకరకాల గురువుల దగ్గర పోయేవారు. ఇలా పత్రి గారిని వదిలేసినవాళ్ళు కొన్ని వందలు కాదు, వేల మందే ఉన్నారు.

అరే ఇంత దైవస్వరూపుల్లాంటివారు, ఇంత జ్ఞానం బోధిస్తూ ఉంటే ఏంటి వీళ్ళు ఇంకొకరి దగ్గరికి వెళ్తున్నారు, ఇంతకన్నా గొప్ప జ్ఞానం ఎక్కడ ఉంది అనుకునేవాడిని. తర్వాత నాకు అర్థమయింది ఎలాంటి వాడికి అలాంటి గురువే నచ్చుతాడని. పత్రి గారు కూడా చెప్పారు ఏ స్థితిలో ఉన్నవాడికి ఆ స్థితిలో ఉండే గురువే నచ్చుతాడు, వాడికే ఆకర్షితుడు అవుతాడు అని.

అలా ఎంతో మంది వస్తూ ఉంటారు ఆయన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతూ ఉంటారు, కానీ ఆయన మాత్రం ఇవేమి పట్టించుకునేవారు కాదు. ఆయన పని ఆయన చేసుకుంటూ వెళ్ళిపోయేవారు. ఎంతమంది ఆయన్ని ఎన్ని విమర్శలు చేసినా, ఎంతమంది ఆయనకు దూరమైనా, ఆయన పని ఆయన చేసుకుంటూ వెళ్ళారు. కానీ ఆయన అంటే ఇష్టపడే, నచ్చే జనం పెరుగుతూనే ఉన్నారు.

ఇప్పుడు నా విషయంలో కూడా నేను గమనిస్తున్నాను. బుద్ధి,

ఆత్మ స్థితిలో ఉన్నవాళ్లే నాకు ఆకర్షితులు అవుతున్నారు. దేహ లాభాల కోసం, మనోలాభాలు అంటే కోరికల కోసం, చూసేవాళ్ళు నాకు ఆకర్షితులు కారు. జ్ఞానకాంక్ష ఉన్నవాళ్లే నా దగ్గరికి రాగలుగుతున్నారు.

అందుచేత మనం సత్యాన్ని వదిలిపెట్టకూడదు. ఎంతమంది దీన్ని అర్థం చేసుకుంటారో! సత్యంలో ఉంటారో! వారు చాలు. ఎందుచేతనంటే సత్యానికి మించింది ఈ సృష్టిలో లేదు, అన్నిటి కంటే గొప్పది సత్యం, దాన్నే మనం ఆశ్రయించాం, దాన్నే మనం అందరికీ బోధిస్తున్నాం. దాన్ని ఆశ్రయించినవాడు, దాన్ని పొందినవాడు ఇంక జన్మ లేని గొప్ప స్థితి పొందుతాడు.

అందుచేత ఈ భౌతికమైన, మానసికమైన లాభాలన్నవి గతంలో చేసుకున్న దాన్ని బట్టి ఉంటాయి కానీ ఇవ్వాళ ఏదో సడన్ గా అన్నీ వచ్చేయమంటే, ఏదో కాసేపు కళ్ళు మూసుకుంటే రావు.

నీకు భవిష్యత్తు మంచిగా మారాలి అంటే ఇప్పుడు నువ్వు చేసే పనిని బట్టే ఆధారపడి ఉంటుంది. అటువంటి పనులు చేయాలి అంటే దానికి తగ్గ గుణం నీలో ఉండాలి. ఆ రకమైన గుణం నీలో లేకపోతే నువ్వే చేయాలనుకున్నా చేయలేవు, నీ భవిష్యత్తు మారదు.

అసలు ఏమీ అక్కర్లేదు, మీ గుణాన్ని మార్చుకోండి, మీ బుద్ధిని వికసింపచేసుకోండి. ఖచ్చితంగా మీ భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుంది. మీ బుద్ధి బాగా ఉంటే మీ భవిష్యత్తు ఎలా ఉంటుంది అనేది మీకే అర్థమవుతుంది.

కనుక సాధన బాగా చేయండి. గొప్పవాళ్ళు చెప్పినటువంటి ఆ పనులు చేయండి, ఆ జ్ఞానం సంపాదించుకోండి, ఖచ్చితంగా భవిష్యత్తు మారుతుంది, గొప్ప జన్మ వస్తుంది.

చాలామంది మా భవిష్యత్తు ఎలా ఉంటుంది అని వాళ్ల దగ్గరా, వీళ్ళ దగ్గరా జాతకాలు చూపించుకుంటారు. అంటే మీ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో అంతకుముందే రాశి ఉంచబడుతుందని చూపించుకుంటారు. కానీ విధి వ్రాతను కూడా మనం ఇప్పుడు చేసే పనులని బట్టి మార్చుకోవచ్చు, వర్తమానమే గొప్ప బహుమానమండి. మీ భవిష్యత్తుని మీరు ఎలా కావాలంటే అలా తయారు చేసుకోవచ్చు, కనుక వర్తమానాన్ని వృధా చేయకండి, పూర్తిగా ఉపయోగించుకోండి.

మన జన్మ ప్రణాళికని మనం ప్రతి క్షణం గుర్తుంచుకోవాలి. ఆత్మ ఉన్నతే మన జన్మ ప్రణాళిక, ఉన్నత లోక ప్రాప్తే మన జన్మ ప్రణాళిక. అది మానేసి భౌతికంగా నువ్వు ఎన్ని చేసినా, ఎంత చేసినా, ఎన్ని లాభాలు పొందినా, అన్నీ వృధా అయిపోతాయి. అన్నీ ఇక్కడ వదిలిపెట్టి వెళ్ళాలి, ఒక్కటీ కూడా రాదు.

నీకు ఏ క్షణమైనా పిలుపు రావచ్చు, నువ్వు కాకతాళీయంగా పుట్టలేదు. ప్రతి జన్మకు ఒక గొప్ప లక్ష్య కారణం, ప్రణాళిక ఉంటుంది. మరి అది తెలుసుకోకుండా ఆ ప్రక్కోడిని చూసి, ఈ ప్రక్కోడిని చూసి, అది నాకు లేదు, ఇది నాకు లేదు అంటే ఎలా?

లోకంలో కోటానుకోట్ల మందిలో ఉన్నా ఆత్మజ్ఞానం పొందడానికి ప్రయత్నిస్తున్న వాళ్ళు అతికొద్ది మంది. 1% ఉంటే గొప్ప. అలాంటి వాళ్ళమే మనం. కనుక మీ సమయాన్ని వృధా చేయకండి, అవసరాలు చూసుకుంటూ, దేనికోసం వచ్చారో దాని మీద దృష్టి పెట్టండి.

పత్రిగారు చెప్పిన మరొక విషయం

**"ప్రతి జన్మకు ఒక గొప్ప లక్ష్య కారణం అంటే ప్రణాళిక ఉంటుంది. కారణమే జన్మకు మూలం. కారణం విత్తనం అయితే వృక్షమే కార్యం. ఆ కార్యమే కారణంలో నిక్షిప్తమై ఉంటుంది. అది కృషి ద్వారా, జీవితం ద్వారా, జన్మ ద్వారా బయటకు వస్తుంది".**

ఇక్కడ ఈ శరీరం వదిలేసాక ఉండే ఆత్మ మళ్ళీ ఇంకో శరీరం తీసుకుంటుంది. దాన్నే ఇంకో జన్మ అంటాం. అలా ఎన్నో జన్మలు తీసుకుంటాం. మరి అన్ని జన్మలు తీసుకోవడానికి లక్ష్య కారణం ఉంటుంది. అంటే ఆత్మకి ఒక లక్ష్యం ఉంటుంది. ఆ లక్ష్యం లేకపోతే ఎందుకు ఇన్ని జన్మలు తీసుకోవడం? ఎందుకు ఇన్ని సార్లు భూమి మీదకి రావడం? ఎందుకు ఇన్ని సార్లు ఈ పాట్లన్నీ పడడం? ఎందుకు ఇంత హైరానా పడడం? ఏమిటి మరి ఆ లక్ష్యం?

పూర్ణాత్మ నుంచి విడువడిన అంశలమైన మనల్ని, పూర్ణాత్మలోని భాగమైన మనల్ని, ఆ పూర్ణాత్మ ఒక శరీరంలో అంటే మానవ దేహంలో ప్రవేశపెట్టే ముందు స్పష్టంగా ఒక లక్ష్యాన్ని మనకి నిర్దేశిస్తుంది. ఏమిటి ఆ లక్ష్యం? నువ్వు నా స్థాయికి అంటే నేను ఉండే లోకానికి అంటే సత్య లోకానికి చేరేదాకా నీకు జన్మలు వస్తూనే ఉంటాయి, చావు, పుట్టుకలు కలుగుతూనే ఉంటాయి.

నీకు కోటి సంవత్సరాలు పడుతుందా? వెయ్యి కోట్ల సంవత్సరాలు పడుతుందా? పదివేల కోట్ల సంవత్సరాలు పడుతుందా? అన్నది అనవసరం. నువ్వు 100 జన్మలు తీసుకుంటావా? 500 జన్మలు తీసుకుంటావా? 1000 జన్మలు తీసుకుంటావా? అన్నది ఆ పూర్ణాత్మకి అనవసరం. నువ్వు ఆ జన్మల్లో ఎన్ని పాట్లు పడతావో, ఎన్ని తప్పులు చేస్తావో, ఎన్ని ఒప్పులు చేస్తావో, ఎంత నరకం అనుభవిస్తావో, ఎన్ని భోగాలు అనుభవిస్తావో అవన్నీ పూర్ణాత్మకు అనవసరం.

అవేమీ పేర్కోలేదు, సింపుల్‌గా ఒక లక్ష్యాన్ని నిర్దేశించింది. ఏమిటి? నువ్వు నా స్థాయికి ఎదగాలి, నేను ఉండే లోకానికి చేరుకోవాలి, నాలా తయారవ్వాలి, నువ్వు కూడా ఒక పూర్ణాత్మ కావాలి. అప్పటి దాకా నీకు అలా జన్మలు వస్తూనే ఉంటాయి. నువ్వు ఏడ్చి మొత్తుకో! దేవుడు నా బతుకు ఇలా చేసేసాడని, దేవుడ్ని నిందించు, ఎన్ని చెయ్యి. నేను నా మొగుడితోటి, నా పెళ్ళంతోటి బాధలు పడలేకపోతున్నాను, నా పిల్లలతో వేగలేకపోతున్నాను, రాత్రీ, పగలు కష్టపడలేకపోతున్నాను అన్నా ఇవన్నీ ఆయనకు అనవసరం.

ఆయన ఒకటే చెప్పాడు. నువ్వు నా స్థాయికి ఎదిగి నేను ఉండే లోకానికి చేరుకోవాలి. అప్పుడు నీకు ఇంక భూమి మీదకి వెళ్లాల్సిన పనిలేదు. లేకపోతే ఒక జన్మ అయిపోయినా, ఇంకో రకమైన జన్మ వస్తుంది. ఒక ప్రాంతంలో జన్మించినా కూడా తర్వాత ఇంకో ప్రాంతంలో పుడతావు. స్త్రీగా జన్మించినా కూడా, ఇంకోసారి పురుషుడిగా పుడతావు. ఒకసారి కోటీశ్వరుడు అంబానీ లాగ, ఇంకోసారి కడు పేదవాడిగా పుడతావు. భోగించినప్పుడు బాగానే ఉంటుంది. రోధించినప్పుడు ఎందుకు ఈ బతుకు అనిపిస్తుంది. ఇలా నువ్వు ఎన్ని రకాల అనుభవాలు పొందుతావో పూర్ణాత్మకి అనవసరం.

వీటి మీద నీకు విసుగెత్తి ఇంక ఇలాంటి జీవితం నాకు వద్దు అని నిర్ణయించుకున్నప్పుడు నువ్వు చేయవలసిన పని ఏమిటి? అంటే పూర్ణ జ్ఞానాన్ని సంపాదించుకుని, పూర్ణాత్మగా నువ్వు తయారవ్వాలి. నేను ఉండేటటువంటి ఈ సత్యలోకానికి నువ్వు చేరుకోవాలి. అదే నీ గమ్యం, పూర్ణాత్మ కావడమే నీ లక్ష్యం.

అది మానేసి పూర్ణాత్మ ఇవ్వబడిన పంచజ్ఞానేంద్రియాలు కలిగిన ఈ శరీరంతో రకరకాల భోగాలు, సుఖాలు అనుభవిస్తూ వాటితోటే పొంగి పోతూ, వివాహం చేసుకుని ఆ స్త్రీతో భోగిస్తూ, ఆ పురుషుడితో భోగిస్తూ మంచి భోగవంతమైన పేలస్ కట్టుకొని అన్ని రకాలుగా అనుభవిస్తూ ఇంతకన్నా ఏముంది జీవితం అని నువ్వు తృప్తి పడిపోతే సరిపోదు.

చాలామంది ప్రక్కవాళ్ళతో పోల్చుకుని అందరికంటే నేను ఎంత

గొప్ప స్థితిలో ఉన్నాను, నాకు ఏ లోటూ లేదు, కావాల్సినంత ఆస్తి ఉంది, ఎంతోమంది పనివాళ్ళు ఉన్నారు, ఏది కావాలంటే అది వెంటనే సమకూర్చుకో గల శక్తి ఉంది, మంచి భార్య ఉంది, పిల్లలు ఉన్నారు, ఇలా నేను శరీరం వదిలేస్తే ఇంక నాకు ఏం కావాలి? ఇలాంటి అదృష్టం అందరికీ ఉండదు అని చెప్పుకుంటూ ఉంటారు.

పిచ్చోళ్ళు అంతలా అన్ని రకాలుగా భోగించినా, సుఖపడినా, జీవించినా చనిపోతారు, మరల భూమి మీదకి వస్తారు. ఇంకో ప్రాంతంలో, ఇంకో శరీరంతో, ఇంకో కులంలో, ఇంకో మతంలో జన్మ తీసుకుంటారు.

ఎందుచేతనంటే! అంతకు ముందు జన్మలో ఎన్నో చేశాడు, ఎన్నో సంపాదించుకున్నాడు, ఎంతో తృప్తి పడ్డాడు. ఇన్ని చేసినా మళ్లీ ఎందుకు వచ్చింది జన్మ? వాడి లక్ష్య కారణాన్ని మర్చిపోయాడు. ఆత్మ అయిన వాడికి, పూర్ణాత్మ నిర్దేశించినటువంటి ఆ లక్ష్య కారణాన్ని మర్చిపోయి అందరికీ గొప్పగా అనిపించే పనులు చేశాడు, ఏ లోటు లేకుండా జీవించాడు. రోగాలు లేవు, కష్టాలు లేవు, సమస్యలు లేవు, కుటుంబ పరంగా కానీ, ఆర్థిక పరంగా కానీ, వాడి తెలివి తేటలతో అవేమీ లేకుండా చేసుకున్నాడు. అందరికీ ఎంతో కొంత మంచే చేశాడు.

ఇన్ని చేసినా విచిత్రం ఏమిటంటే! మళ్లీ జన్మ తీసుకోవాల్సి వచ్చింది. ఎందుకు జన్మ తీసుకున్నాడు? ఆ లక్ష్య కారణాన్ని సాధించే ప్రయత్నం చేయలేదు అందుకే మళ్లీ గోడకి కొట్టిన బంతిలా తిరిగొచ్చాడు.

ఆత్మ అయిన ప్రతి ఒక్కరు పై లోకాల్లో ఉన్నప్పుడు నేను కొన్ని పనులైనా చేసి వస్తాను అని ఒక ప్రణాళిక వేసుకుంటారు. ఆ స్థాయి, ఆ స్థితి సంపాదించాలంటే ఒక్క జన్మలో సాధ్యం కాదు కాబట్టి, వాళ్ళు తీసుకునే జన్మలో దాన్ని కొంతైనా సాధించాలి. అంటే భూమ్మీద వారు ధరించిన శరీరంతో "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేయాలి.

ఒక సద్గురువును కలవాలి, వారు బోధించినటువంటి మార్గాన్ని

అక్కడ ఆచరించే ప్రయత్నం చేయాలి. అప్పుడు వాళ్ళ జ్ఞానం కొద్ది కొద్దిగా పెరుగుతూ ఉంటుంది. జ్ఞానం పెరిగే కొద్ది వాళ్ళకే ఇంకా క్లారిటీ వస్తూ ఉంటుంది. ఆ గురువు ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు చేయగలిగింది వారికి బోధిస్తారు. నువ్వు ఆ టాపిక్ పూర్తి చేస్తే, ఇంకో కొత్త టాపిక్ ఇస్తారు. ఒక్కసారే నువ్వు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లోనూ, పిహెచ్డి లోనూ కూర్చోలేవుగా!

అందుచేత గురువు ఏం చేస్తాడంటే? ఎలిమెంటరీ వాళ్ళకి ఎలిమెంటరీ సబ్జెక్టులు చెప్తాడు. టెన్త్ వాళ్ళకి టెన్త్ సబ్జెక్టులు చెప్తాడు. డిగ్రీ వాళ్ళకి డిగ్రీ చెప్తాడు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ వాళ్ళకి పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులు చెప్తాడు. అలా మెల్లి మెల్లిగా వాడు పిహెచ్డి చేరుకొనే వరకు సద్గురువు సహకరిస్తూనే ఉంటాడు.

అలా పత్రి గారిని మేడం, నేను అనుసరించడం వల్లే మేము కూడా ఈ స్థాయికి రాగలిగాం. నేర్చుకునే స్థాయి నుంచి బోధించే స్థాయికి రాగలిగాం. ఇప్పుడు నేను కూడా మీ అందరికీ చెప్పేది ఏమిటంటే? ముందు నేర్చుకోండి, నేర్చుకుంటూనే బోధించడం కూడా ప్రాక్టీస్ చేయండి అంటాను.

ఏది ఏమైనా గుర్తుపెట్టుకోండి మూలం లక్ష్య కారణం. మీ లక్ష్యం బాగా సంపాదించి, మంచి ఇల్లు కట్టుకోవడం కాదు. ఒక కారు కొనుక్కొని మీ భర్తతో, మీ భార్యతో, మీ పిల్లలతో ఎంజాయ్ చేయడం కాదు. పిల్లల్ని బాగా పెంచడం మీ లక్ష్యం కాదు.

అసలు నువ్వు ఎవరో? నువ్వు చేయవలసింది ఏమిటో? తెలుసు కోవాలి. మీ లక్ష్యాన్ని సాధించడానికి సందర్భానుసారంగా కఠినమైన నిర్ణయాలు కూడా తీసుకోవాల్సి వస్తుంది. నువ్వు మొహమాట పడితే, జాలి పడితే, దయ తలిస్తే ఆ జన్మ వృధా అయిపోతుంది. ఆ ప్రణాళిక ప్రకారం నువ్వు జీవించినట్టు కాదు. మళ్లీ అదే ప్రణాళికతో ఇంకో జన్మ తీసుకుని రావాలి. ఓ క్లాస్ ఫెయిల్ అయిపోతే మళ్లీ అదే క్లాసే ఎలా చదువుతామో అలా నువ్వు సాధించవలసింది సాధించకపోతే మళ్లీ అలాంటి జీవితమే తీసుకోవాలి.

పత్రీజీ చెప్పిన మరొక విషయం

**“ఆత్మ ఉన్నతి కోసం, ఆత్మ ప్రగతి కోసం నిర్ణయించుకొని ఒక ప్రణాళిక రచించుకొని భూమి మీదకి వచ్చినవారు అది కాకుండా దేహ ఉన్నతి కోసం, దేహ ప్రగతి కోసం, దేహ సుఖాల కోసం ప్రయత్నించడమే ఆశ్చర్యకరమైన విషయం అన్నారు”.**

పత్రి గారు ఇంకా ఏం చెప్పారంటే! మహాత్ములందరూ తాము ఎందుకోసం జన్మించారో తెలుసుకున్నవారే! ఎలా తెలుసుకుంటారు? అని మీకు కూడా సందేహం రావచ్చు.

స్వామి వివేకానంద ఆయన గురువైనటువంటి రామకృష్ణ పరమ హంస ద్వారా ప్రేరణ పొందాడు. ఆయన జీవితమే మారిపోయింది. ఆయనకు ఆయన ప్రణాళిక ఏమిటో, ఏమి చేయాలో అర్థమయింది. ఏమి చేయడానికి భూమి మీదకు వచ్చాడో అన్నీ తెలుసుకోగలిగాడు. అప్పటి నుంచి ఆయన జీవితమే మారిపోయింది.

అలాగే బుద్ధుడు ఒక రాజకుమారుడు. ఆయన జన్మించినప్పుడు ఆయన తండ్రి గురువుగారికి జాతకం చూపిస్తే వీడు గొప్ప చక్రవర్తి అయినా అవుతాడు, లేకపోతే గొప్ప యోగి అయినా అవుతాడు అని చెప్పాడు. ఆయనకు భయం పట్టుకుంది, వీడు చక్రవర్తి అయితే పర్వాలేదు. వీడు యోగి అయ్యి సన్యాసుల్లో కలిసిపోతే నేను ఈ రాజ్యాన్ని ఏం చేయాలి? నా తర్వాత ఎవరు చూసుకుంటారు? అని భయపడ్డాడు, బెంగ పెట్టుకున్నాడు.

అందుచేత జీవితం మీద విరక్తి కలిగించే దృశ్యాలేమీ ఆ పిల్లవాడి కంట పడకుండా పెంచి పెద్దవాడ్ని చేశాడు. పెద్దవాడయ్యాక బుద్ధుడికి బయటికి వచ్చి తన రాజ్యాన్ని చూడాలనిపించింది. రథం ఎక్కి రాజ్యం పర్యటిస్తూ ఉంటే ఒక బిచ్చగాడు కనిపించాడు. ఇంకొకసారి రోగంతో ఉన్నవాడు కనిపించాడు. ఇంకొకసారి ఎవడో చనిపోతే అందరూ ఏడవడం చూశాడు. ఆ రథం తోలేవాడిని అడిగాడు, లోకంలో మానవులు ఇన్ని రకాలుగా బాధపడవలసి వస్తుందా?అని. అప్పుడు వాడు ఇది సహజం అండి అని చెప్పాడు.

అప్పుడు బుద్ధుడు ఆలోచనలో పడ్డాడు. మానవులకి ఇలాంటి స్థితి రాకుండా ఉండాలంటే? బాధ పడకుండా ఉండాలంటే? దుఃఖ పడకుండా ఉండాలంటే? ఏం చేయాలని చాలా తీవ్రంగా ఆలోచించాడు.

అప్పటికే తనకి వివాహం అయింది, ఓ పిల్లవాడు కూడా ఉన్నాడు. నేను ఈ కోటలో ఈ రాజ ప్రసాదంలో ఉంటే తెలుసుకోలేను అని, ఇది నా పని కాదు అని నిర్ణయించుకొని రాజ్యాన్ని, భార్యను, పిల్లవాడిని వదిలేసి మానవుడు దుఃఖం లేకుండా జీవించాలంటే ఏం చేయాలి? అన్నది తెలుసు కోవాలని బయలుదేరాడు. ఏడు సంవత్సరాలు రకరకాల గురువుల్ని ఆశ్రయించి రకరకాల సాధనలు చేశాడు. చివరకు తన శ్వాసను తాను గమనించి మూడు జాముల్లో పరిష్కారం తెలుసుకున్నాడు. ఆ సంఘటనే ఆయనకి ప్రేరణ.

మన పత్రి గారికి కర్నూల్లో ఆయన గురువు గారైనటువంటి సదానంద యోగి పరిచయం అవ్వడం, ఆయన ద్వారా నువ్వు చేయవలసింది ఇది కాదు నువ్వు చేయవలసిన గొప్ప కార్యం ఒకటి ఉంది. నువ్వు అందరినీ శాకాహారులను చేయడానికి, అందరికీ "శ్వాస మీద ధ్యాస" ధ్యానం బోధించడానికే భూమి మీదకి వచ్చావు అని సదానంద యోగి చెప్పిన సందేశమే పత్రి గారికి ప్రేరణ అయింది.

అలాగే 23 సంవత్సరాల క్రితం వ్యాపారం చేసుకునే నాకు పత్రిగారి పరిచయం కలిగిన తర్వాత ఆయన నాకు నువ్వు దేహం కాదయ్యా అన్నాడు. చాలా ఆశ్చర్యం వేసింది, మరి నేను ఎవరండి? అంటే నువ్వు ఆత్మవయ్యా అన్నాడు. ఈ మాట ఇంకా ఆశ్చర్యం వేసింది! నేను ఆత్మ అనే మాట ఎప్పుడూ వినలేదు, ఆత్మ ఏమిటో తెలీదు, అది ఎక్కడ ఉంటుందో తెలీదు, ఎలా ఉంటుందో తెలీదు, ఎక్కడైనా కనిపిస్తుందా అంటే కనిపించదు. అలాంటి ఆత్మ నేను అన్నాడాయన.

చాలామంది విని వదిలేస్తారు. నేను మాత్రం అంత గొప్పవాడు

చెప్పిన మాటలు విని వదిలేయలేదు. వాటి గురించి చాలా తీవ్రంగా ఆలోచించాను. ఎందుచేతనంటే దేహం నేను అనుకునే ఈ దేహాన్ని బాగా సుఖపెట్టడానికే ఇన్ని వ్యాపారాలు చేస్తూ, ఇంత డబ్బు సంపాదించాను.

గొప్పవాళ్ళవి పుస్తకాలు చదివాను. పత్రిగారివి ఎన్నో క్యాసెట్లు విన్నాను. భగవద్గీత, ఉపనిషత్తులు చదివాను. అప్పుడు అర్థమైంది ఆయన చెప్పింది సత్యము అని. ఈ ధనం నాకు లాభించదు, నాకు లాభించేది జ్ఞానము అన్న విషయం కూడా తెలుసుకున్నాను. అప్పుడే ధన సంపాదన ఆపి జ్ఞాన సంపాదన మొదలుపెట్టాను. పత్రి గారి పరిచయమే ఆ సంఘటనే నాకు ప్రేరణ. నా ద్వారా మా మేడం కూడా ఈ విషయాలన్నీ తెలుసుకొని ప్రేరణ పొందింది.

ఇలా ప్రతి ఒక్కరికీ జీవితంలో కొన్ని సంఘటనలు ప్రేరణ కలిగిస్తాయి. మీరు ఏం నిర్ణయించుకున్నారో ఏం చేయాలని ప్రణాళిక వేసుకున్నారో, ఎందుకు జన్మించారో జన్మించిన తర్వాత మర్చిపోతారు.

కానీ మీ మీ అర్హతను బట్టి ఏదో ఒక వయసులో ఏదో ఒక సంఘటన ద్వారా, ఎవరో ఒకరి సందేశం ద్వారా, ప్రేరణ పొందుతారు, మార్పు తెచ్చుకుంటారు. మీరు ఎందుకు జన్మించారో అది కూడా తెలుసుకుంటారు. మీరెవరో తెలుసుకుంటారు, మీ జన్మ లక్ష్యం తెలుసుకుంటారు, మీ ప్రణాళిక కూడా మీకు అర్థమవుతుంది, ఆ రకంగానే మీ జీవితం సాగుతుంది.

ఆత్మైన మీ ఉన్నతి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు ఆర్థిక పరంగా, సంసార పరంగా, కుటుంబ పరంగా ఎన్నో ఇబ్బందులు, ఒడిదుడుకులు, కుటుంబంలో గొడవలు, పరీక్షలు, ఆటంకాలు ఎదురవుతాయి. ఎన్ని ఎదురైనా మీ ప్రయత్నం మానరు. పత్రి గారి పరిచయం అయ్యి ఈ మార్గంలోకి వచ్చిన తర్వాత వ్యాపారాలన్నీ మానేసి, పిల్లల్ని బయటికి పంపినప్పుడు వాళ్ళ వాటాలు వాళ్ళకివ్వాల్సి వచ్చినప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాను.

అలా 2002 నుంచి 2012 వరకు 10 సంవత్సరాలు మేమిద్దరం చాలా చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. అయినా మేము ఈ మార్గం నుంచి తప్పుకోలేదు. ఎందుకో తెలీదు కానీ 2013 నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామో అవన్నీ తొలగిపోవడం మొదలయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి, పిల్లలతో ఉండే అభిప్రాయ భేదాలు కూడా తొలగిపోయాయి.

అందుచేత ఈ ఆధ్యాత్మిక మార్గంలోకి రావడం అంటే ఎవ్వరికైనా సామాన్యమైన విషయం కాదండి. చూసుకోండి కావాలంటే! చాలా ఉంటాయి. కుటుంబంలోనే కాదు. ఇరుగు పొరుగు వారితో, సమాజంలో, సంఘంలో, బంధువులతో ఎన్ని గొడవలండి! వాళ్ళు చేసే పనులు పూర్తి భిన్నంగా ఉంటాయి.

ఇప్పుడు చాలామంది తల్లితండ్రులు మాంసాహారం మానేస్తున్నారు. కానీ పిల్లలు మానరు. అలవాటు చేసింది వీళ్లే, మళ్ళీ మానమనేది కూడా వీళ్లే. బాగా అలవాటు చేసి, మంచి రుచిగా వండి పెట్టి, ఇప్పుడు మానేయమంటే ఎలా? ముక్క నమలడం అలవాటైనోడు ఎలా వదిలేస్తాడండి?

కావాలంటే మిమ్మల్నైనా వదిలేస్తాడు కానీ దాన్ని వదల్లేడు. మిమ్మల్ని అడుగుతారు అమ్మా నువ్వు ఏ వయసులో మానేసావు? అని. నేను 45 లేకపోతే 50లో మానేశా అని చెప్తే నేను కూడా 50 రాగానే మానేస్తాను అంటాడు.

ఈ మార్గం మంగలి కత్తి మీద నడక లాంటిది అని చెప్తారు. మామూలు కత్తి మీదైనా నడవచ్చుట, కానీ మంగలి కత్తంత పదును ఇంక దేనికి ఉండదు కాబట్టి నడవడం కష్టం. ఈ కష్టాలు అందరికీ ఉంటాయండి, ప్రతీ మహాత్ముడు ఏదో ఒక రూపంలో ఏదో ఒక రకంగా జీవితంలో ఎదుర్కుంటూనే ఉంటాడు, ఎంత ఎదుర్కుంటే అంత పురోగతి సాధిస్తారు.

ఒక రకంగా చెప్పాలంటే ఇది ఏటికి ఎదురీదడం లాంటిది. కాలవ నీరు ఎలా ప్రవహిస్తే అలా ఈత కొట్టడం తేలికే, మీరేం పెద్ద కష్టపడక్కర్లేదు.

కాస్త అలా తేలుతూ ఉంటే అదే తీసుకుపోతుంది, కానీ ఎదురీత కొట్టాలి అంటే వాడికి ఉన్న దమ్మంతా అయిపోతుంది.

ఈ ఆధ్యాత్మిక మార్గం కూడా అలాంటిదే. కానీ అలా ఎదురు ఈద గలిగినవాడు చాలా గొప్పవాడు, దమ్మున్నవాడు. వాళ్ళూ, వీళ్ళూ అనేమీ లేదు, అందరూ ఎదురీదుతున్న వాళ్లే! అంత కష్టపడితేనే మీరు లక్ష్యాన్ని సాధించ గలుగుతారు.

ఇది పూల మీద నడక కాదండి. ఈ మార్గంలో బాహ్యంలో వచ్చే ఇబ్బందులు, అవరోధాలు, కష్టాలు ఒక రకంగా ఉంటాయి. వాటికి మించిన ఇబ్బందులు అంతరంలో కూడా ఉన్నాయి. అంతరంలో ఏముంది అంటారు? వాటికి మించినటువంటి ఇబ్బంది అంతరంలో ఉన్న మనసు పెడుతుంది. మీరు అది పెద్ద ఇబ్బంది కాదేమో అనుకుంటారు.

మీరు కళ్ళు మూసుకున్నప్పుడు తెలుస్తుంది అది ఇబ్బంది పెడుతుందో? లేదో? అందుకే మనకి “శ్వాస మీద ధ్యాస” అని పత్రి గారు చాలా తేలికైన మార్గం చెప్పారు. ఆయన ఏ కండిషన్లు కూడా చెప్పరు. నీకు నచ్చినట్టు కూర్చో, కావాలంటే కాళ్ళు చాపుకో, నచ్చిన చోట కూర్చో, మెత్తటి సోఫా మీద కూర్చో, లేదా పక్క మీద కూర్చో, సుఖాసనంలో ఎలా కావాలంటే అలా కూర్చో అన్నారు. నీ శరీరాన్ని నీకు ఇష్టం వచ్చినట్టే కూర్చోబెట్టు, కళ్ళు మూసుకో అంతే! అన్నారు.

మీరు కళ్ళు మూసుకోవడమే కదా! అనుకుంటారు. అది కూడా పెద్ద కష్టమే అన్నది కళ్ళు మూసుకున్నాక తెలుస్తుంది. కళ్ళు మూసి “శ్వాస మీద ధ్యాస” పెట్టడం అన్నది చాలా కష్టం. ఇప్పుడు మన సొసైటీలో సంగీత ధ్యానం అని మనకు నచ్చే రకరకాల పాటలు వాయిస్తూ ఉంటారు. ఆ పాటలు మనలో ఉత్తేజాన్ని కలిగిస్తాయి.

ఏదైనా ప్రోగ్రాం జరిగితే కళ్ళు తెరిచి ఆ పాటలు అన్నీ వింటూ

ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు ధ్యానం అనే పేరుతో కళ్ళు మూసుకుని వింటున్నారు. అదే తేడా అంతకన్నా ఏమీ లేదు. ఆ పాటలు మార్చి మార్చి వస్తూ ఉంటే అలా ఎన్ని గంటలైనా కూర్చుంటారు. అలా ఆ పాటలు వింటూ కూర్చుంటే అది ధ్యానం ఎలా అవుతుంది చెప్పండి!

అందుచేత ఇంత ముళ్ళ బాటలో పయనించగలిగినవాడు గొప్ప వాడు. అందుకే 'ప్రపంచాన్ని జయించిన వాడి కంటే మనసును జయించిన వాడు గొప్పవాడు.' అంటారు. మూడు గంటలు, నాలుగు గంటలు ధ్యానంలో కూర్చున్న మీరందరూ కూడా అలెగ్జాండర్ చక్రవర్తి కంటే గొప్ప వాళ్ళండి. వాడు ప్రపంచాన్ని జయించాడు, మీరు మనసును జయించారు.

కృష్ణుడు అర్జునుడ్ని యోగివికా అర్జునా! అన్నప్పుడు అర్జునుడు నువ్వు బాగానే చెప్పావు కానీ మనసును నిగ్రహించడం అసాధ్యం, అసంభవంలా కనబడుతుంది అన్నాడు. అప్పుడు కృష్ణుడు ఏమన్నాడంటే?

**శ్లో॥ అసంశయం మహాబాహో మనోదుర్నిగ్రహం చలమ్**
**అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణచ గృహ్యతే (భ.గీ.6.35 )**

తా:– గొప్ప బాహువులు కల అర్జునా మనసు నిగ్రహించుట కష్టమే, అది చంచలమైనది. దీంట్లో ఎలాంటి సందేహం లేదు. కానీ అభ్యాస వైరాగ్యాల చేత మనసును నిగ్రహించవచ్చును అని శ్రీకృష్ణ భగవానుడు చెప్పాడు.

ఇప్పుడు మనకి ఉండే సమస్యకి పరిష్కారం చెప్పారు ఆయన. అభ్యాసము, వైరాగ్యం.

మహాత్ములందరూ అంటే ఆత్మజ్ఞానం పొందిన యోగులు, యోగీశ్వరులు, అంతా కూడా వాళ్ళు ఎందుకోసం జన్మించారో తెలుసుకున్న వారే. వాళ్ళకీ ఈ సంసారం, ఈ కష్టాలు, కన్నీళ్లు, ఆటుపోట్లు, అవమానాలు అన్నీ ఉంటాయి. కానీ వాటిని లెక్క పెట్టకుండా ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి వాళ్ళ ఆత్మ ప్రగతిని అనుసరించి ఎదుగుతూ ఉంటారు.

అందుచేత వాళ్ళు ఎలాంటి అవగాహనతో ఉంటారంటే? నేను నా

జీవిత ప్రణాళిక ప్రకారం బాగా జీవించాను, జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకున్నాను, ఎన్ని త్యాగాలకైనా వెనకాడలేదు, ఆత్మ ప్రగతిని సాధించడానికి, ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవడానికి చేసే ప్రయత్నంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఓర్చుకున్నాను, ఎన్నో అవమానాలు సహించాను, ఎన్నో బాధలు భరించాను, నా ప్రయత్నం మానలేదు. ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు వచ్చినా సరే ఆత్మహత్య చేసుకోలేదు అనే భావనతో జీవిస్తారు. ఇలా ఈ ఆధ్యాత్మిక మార్గంలో ప్రయత్నించే వారికి ఎంతో దృఢ దీక్ష ఉంటుంది.

పత్రి గారు ఇచ్చిన ఈ సందేశాన్ని బట్టి మనకు అర్థమవుతుంది. ఆత్మహత్య చేసుకోవాలనేటటువంటి పరిస్థితులు ఏర్పడతాయి. అది భార్య వల్ల కావచ్చు, భర్త వల్ల కావచ్చు, పిల్లల వల్ల కూడా కావచ్చు. అది సామాన్యమైన విషయం కాదు, ఎన్ని ఉన్నా సరే అవి భరించాలి కానీ ఆత్మహత్య చేసుకోకూడదు.

అలా సాధించినవాడు ఏమని భావిస్తాడంటే అటువంటి పరిస్థితిలో కూడా నేను ఆత్మహత్య చేసుకోలేదు. ఎవరినీ, వేటినీ చంపలేదు, అన్నిటిని భరించి జీవితాన్ని సుఖమయం చేసుకున్నాను. నా జీవిత ప్రణాళిక ప్రకారం నేను జీవించాను, ఇతరులకు ఆత్మజ్ఞానం అందించడానికి నా వంతు ప్రయత్నం నేను చేశాను. నా తోటి వాళ్ళందరూ రాళ్లు వేస్తున్నా సరే నేను సంతృప్తిగా చేశాను అని భావిస్తాడు.

మరి పత్రిగారు ఈ మార్గంలోకి వచ్చి ఆత్మోన్నతికి, లక్ష్యాన్ని సాధించడానికి చేసే ప్రయత్నంలో ఎన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందో వివరించారు. అంటే పత్రి గారు చెప్పిన దాన్ని బట్టి ఇది పూల బాట మటుకు కాదు అన్నది అర్థం చేసుకోవాలి..

మరి మీరు కనుక వేటికీ భయపడకుండా, వెనక అడుగు వేయకుండా, ఆత్మహత్య చేసుకోకుండా, కొనసాగించినట్లయితే ఖచ్చితంగా పురోగతి సాధిస్తారు. ఇంకా ఏమన్నారంటే?

ఈ ఆత్మ మార్గంలో, ఆత్మ పురోగతి కోసం మీరు ప్రయత్నిస్తున్నప్పుడు మీ చుట్టూ ఉన్నవారో, కుటుంబంలో వారో, మీ స్నేహితులో రకరకాలుగా రాళ్ళు వేస్తారు. అయినా సరే వాటిని పట్టించుకోకూడదు. మీరు చేయవలసిన పని ఆపకూడదు, మీరు కొనసాగిస్తే మీరు లక్ష్యాన్ని ఎందుకు సాధించలేరు? ఖచ్చితంగా సాధిస్తారు.

ఇంకా ఏమన్నారంటే? ఈ కష్టాలు, నష్టాలు ఎప్పుడూ ఉండవు! అన్నారు. ఇప్పుడు నా వరకే చూడండి. కుటుంబ పరంగా, స్నేహితుల పరంగా, ఎన్నో విమర్శలు వచ్చాయి. ఇలా ఉన్నాడేంటి వీడు? ఇలా తయారైపోయాడేంటి వీడు? మంచి మంచి వ్యాపారాలు ఉన్నాయి. వాటిని వదిలేయడం ఏమిటి? పిచ్చోడిలా ఉన్నాడు అనేవారు, అప్పుడూ రాళ్ళు వేసేవారు.

మీరు గమనిస్తే ఇప్పుడు కూడా వేస్తున్నారు. మనం వచ్చిందే సత్య మార్గంలోకి, సత్యాన్ని బోధించడానికి, సత్యాన్ని ఆచరించడానికి, సత్యంలో జీవించడానికి. ఆ రకమైన ప్రయత్నం ఇప్పుడు మనం చేస్తూ ఉంటే ఈ మార్గంలో ఉన్నవాళ్ళు కూడా ఎన్ని రకాల విమర్శలు చేస్తున్నారో చూడండి!

పత్రి గారు ఒక సందర్భంగా చెప్పారు. ఆత్మజ్ఞాని చెప్పే మాటలు అజ్ఞానులకు అర్థం కావట. ఇప్పుడు మనం చెప్తున్నటువంటి ఈ విషయాలు అజ్ఞానంలో ఉన్న వాళ్ళకి ఏం అర్థమవుతాయండి! అవి అర్థం చేసుకునే స్థాయికి వాళ్ళు ఎదగలేదు కాబట్టి విమర్శిస్తూ ఉంటారు.

ఇప్పుడు మనం సత్యాన్ని ఆశ్రయించండి అని చెప్తున్నాం. కాని మ్యూజిక్ మీద ధ్యాస పెడితే మీరు అసత్యాన్ని ఆచరించినట్టు అవుతుంది అని చెప్తూ ఉంటే ఎవ్వరికీ అర్థం కావట్లేదు. పత్రి గారు చేయించారు కదా అంటారు. అక్కడికీ పత్రి గారు "నేను చేసింది చేయకండి, చెప్పింది చేయండి" అని చెప్పినటువంటి వీడియో పెడితే అదీ అర్థం కావట్లేదు. మ్యూజిక్ వద్దంటారేంటి? మ్యూజిక్ ఎంత గొప్పది? ఆయన చెప్పలేదా? మ్యూజిక్ గొప్పతనం మీకేం తెలుసు? అని మాట్లాడుతూ ఉంటే ఆ వీడియో కూడా

పెట్టాం.

పత్రి గారు స్వయంగా చెప్పారు ధ్యానంలో కూర్చునే ముందు నేను ఫ్లూట్ వాయిస్తూ ఉంటాను. ఒక యోగి అలా ఫ్లూట్ వాయించినప్పుడు ఆ నాదంతో పాటు, ఆయన శక్తిని కూడా కొంత వాళ్ళు పొందగలుగుతారు కానీ అది కూడా కొంతవరకే అని చెప్పారు.

అందుచేత రెండు, మూడు నిమిషాలు అయిపోయాక మీరు "శ్వాస మీద ధ్యాస" ఉంచాలి అని పత్రి గారు చెప్పిన ఆ వీడియో పెట్టినా అదీ అర్థం కావట్లేదు. అంటే ఆత్మజ్ఞానులు చెప్పిన మాటలు అజ్ఞానులకి అర్థం కావు. అందుకే ఆత్మజ్ఞానులు అటువంటి మాటల్ని పట్టించుకోరు. ఎవడో ఏదో అన్నాడని మనం సత్యం వదిలేస్తే నష్టపోయేది మనమే.

అందుచేత వాటిని మనం పట్టించుకోవాల్సిన పనిలేదు. అర్థం చేసుకున్నవాడు అర్థం చేసుకుంటాడు, అర్థం చేసుకోలేని వాడు చేసుకోలేడు. అందరూ అర్థం చేసుకోవాలని ఏమీ లేదు, అందరూ మారిపోవాలని ఏమీ లేదు.

అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. నా జీవితంలోనూ ఉంటాయి, మేడం జీవితంలోనూ ఉంటాయి, మీ జీవితంలోనూ ఉంటాయి. వాటికి మీరు భయపడినా, వెనకడుగు వేసినా, మళ్లీ చాలా జన్మలు తీసుకోవాలి, వచ్చిన అవకాశం కోల్పోయిన వారు అవుతారు.

మళ్లీ ఎప్పటికి జన్మ వస్తుందో తెలియదు, మళ్లీ ఈ మార్గంలోకి రాగలుగుతారో! లేదో! తెలియదు, ఆ జన్మలో ఎలాంటి ప్రాంతంలో, ఎలాంటి కుటుంబంలో, ఎలాంటి ప్రదేశంలో జన్మ తీసుకోవాల్సి వస్తుందో తెలియదు. అందుచేత ఎన్ని కష్ట నష్టాలు ఉన్నా ఈ మార్గాన్ని వదలకూడదు అని చెప్పడమే ఈ సందేశం యొక్క అంతరార్థం.

ఆయన ఇంకా ఏమన్నాడంటే **"నేను ఏదో లోకం నుంచి వచ్చాను. మరో ఉన్నతమైన లోకానికి వెళ్తాను".**

ఇక్కడ నేను రావడం ఏదో లోకం నుంచి వచ్చాను. కానీ ఇప్పుడు శరీరం వదిలిన తర్వాత ఇంకొక ఉన్నతమైన లోకానికి వెళ్తాను అనే మాట వాడారు.

అంటే మనం ఇప్పుడున్న పరిస్థితి కంటే కూడా ఉన్నతమైనటువంటి పరిస్థితులకి చేరుకుంటాం అంటే అంతకన్నా గొప్ప లోకాలకి వెళ్తాం. అంతకన్నా ఇంకేం కావాలి, ఇక్కడ ఏదో హాయిగా పెళ్ళాం, పిల్లలతో జీవించి నిష్క్రమించడానికి రాలేదు. పత్రిగారి మాటలను బట్టి ఇది మీరు అర్థం చేసుకోవాలి.

అందుచేత ఇవన్నీ బాగా అర్థం చేసుకోవాలి. మీరు ఎంత అర్థం చేసుకుంటే అంత పట్టుదలగా ఈ మార్గంలో మీరు కృషి చేస్తారు, చివరికి సాధిస్తారు. మీరు శరీరం వదిలి పైకి వెళ్ళినప్పుడు ఇప్పుడు భూమిమీద ఉన్నవి ఏమీ ఉండవు. ఈ భార్య ఉండదు, భర్త ఉండడు, ఈ పిల్లలు ఉండరు, ఈ పరిస్థితులు ఉండవు. అన్నీ ఇక్కడే వదిలేస్తారు. అసలు వాటితో మీకు సంబంధమే ఉండదు.

అక్కడ లోకాలే వేరు, అక్కడ అసలు ఈ దేహమే ఉండదు, ఇక్కడితో దీని చరిత్ర ఆఖరు, మళ్ళీ ఇలాంటి దేహం లోకి మీరు రావడం అసంభవం. మళ్ళీ కొత్త ప్రదేశంలో, కొత్త దేహంతో, కొత్త రూపంతో, కొత్త జన్మ తీసుకుంటారు. అదికూడా మీరు జన్మించవలసిన అవసరం ఉంటే, లేకపోతే అది కూడా లేదు. అది ఇక్కడ మీరు చేసే కృషిని బట్టి ఉంటుంది.

అందుచేత మీరు అడిగే ఎన్నో ప్రశ్నలకి సమాధానాలు ఈ సందేశంలో ఉన్నాయి. తప్పనిసరిగా దీన్ని బాగా స్టడీ చేయండి ఇక్కడితో వదిలేయకండి. ధైర్యం వస్తుంది, ఏం చేయాలో అర్థమవుతుంది, పట్టుదలగా సాధిస్తారు.

పత్రీజీ చెప్పిన మరొక విషయం

## "ఎందుకోసం అయితే జన్మ తీసుకున్నామో అది చేయకుండానే తిరిగి వెళ్ళిపోవడం ఆశ్చర్యకరమైన విషయం అన్నారు".

ఎందుచేతనంటే ఒకానొక విషయం కోసం చక్కగా ప్రణాళిక వేసుకొని, పైలోకాల్లో రిహర్సల్స్ చేసుకొని, భూమి మీదకు వచ్చి అది మర్చిపోయి ఏదేదో చేసుకొని వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం.

ఇంకా చెప్పాలంటే సత్యం కోసం వచ్చిన వాళ్ళం ఆ సత్యాన్ని తెలుసు కోకుండా వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం. కానీ మహాత్ములందరూ తాము ఎందుకోసం జన్మించారో తెలుసుకున్న వారే. వాళ్లకు ఈ సంసారాలు, కష్టాలు, కన్నీళ్లు, ఆటుపోట్లు, అవమానాలు అన్నీ ఉంటాయి. కానీ వాటిని లెక్క పెట్టరు. వాళ్ళు ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి వాళ్ళ వాళ్ళ ఆత్మ ప్రగతిని అనుసరించి వెళ్ళడమే ఆ జన్మకు కారణం అవుతుంది.

వారి జీవితంలో వారు చేయదగిన లోక కళ్యాణ కార్యక్రమాలు చేసి మరీ వెళ్తారు. వారు అనేక జన్మల్లో ఎన్నో విషయాలు నేర్చుకున్నారు, నేర్పిస్తూ కూడా నేర్చుకున్నారు. చివరి జన్మల్లోకి వచ్చారు, వారికి ఇంతకన్నా చేయాల్సింది ఏమీ లేదు. వారు ఇలా జ్ఞానం నేర్పించే జన్మే ఆఖరి జన్మని తెలుసుకున్నారు.

ఇక్కడ మనందరం కూడా ఒక విషయం బాగా అర్థం చేసుకోవాలి. పత్రి గారు మనకి ధ్యానం చెయ్, జ్ఞానం సంపాదించు, ఆ జ్ఞానాన్ని ఇతరులకి బోధించు అని చెప్తూ ఉంటారు. ఇక్కడ జ్ఞానాన్ని నేర్పించే జన్మే ఆఖరి జన్మ అవుతుంది. అందుకే ఆయన మనందరికీ కూడా నువ్వు తెలుసుకున్న జ్ఞానాన్ని అందరికీ చెప్పు అంటారు.

మన సొసైటీలో మన వాళ్ళు ఇంకా ఎన్నో పనులు చేస్తూ ఉంటారు. కొంతమంది పిరమిడ్లు కడుతూ ఉంటారు. కొంతమంది శాకాహార ర్యాలీలు చేస్తూ ఉంటారు. కొంతమంది ఈ "శ్వాస మీద ధ్యాస" ధ్యానాన్ని అందరికీ

నేర్పుతూ ఉంటారు. స్కూల్స్ కి వెళ్లి చెప్తారు, పల్లెటూళ్ళకి వెళ్లి చెప్తారు, కొత్తవాళ్ళు ఎవరుంటే వాళ్ళ దగ్గరికి వెళ్లి చెప్తూ ఉంటారు.

ఇవన్నీ మంచి కార్యక్రమాలే. ఇవి నేర్చుకుంటే తప్ప జ్ఞానం సంపాదించుకోలేరు. అక్షరాలు నేర్చుకోకుండా మీరు డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్లు ఎలా చేయగలరు! అలాగే ఈ ఫండమెంటల్ పాయింట్లు ఈ ధ్యానం చేస్తూ జ్ఞానం సంపాదించాలి అంటే ముఖ్యమైన కండిషన్ మాంసం మాని శాకాహారం తీసుకోవడం. అలాగే వీలైన వాళ్ళు పిరమిడ్లలో ధ్యానం చేస్తే శక్తి బాగా సంపాదించుకుంటారు, తొందరగా జ్ఞానం సంపాదించుకునే అవకాశం ఏర్పడుతుంది.

అంతేకాదు సరైన ధ్యానం చేస్తూ అదే అందరికీ  చెప్పాలి. ఇది 18 ఆదర్శ సూత్రాల్లో మొదటి సూత్రం.

అందుచేత ఇవన్నీ చేస్తూ మెల్లి మెల్లిగా జ్ఞానం పెంచుకుంటూ ఆ జ్ఞానాన్ని ఇతరులకి నేర్పించే ప్రయత్నం ఎవరైతే చేస్తారో వారికి అదే ఆఖరి జన్మ అని పత్రి గారు చెప్పడం జరిగింది. అందుచేత చిన్న విషయం దగ్గర నుంచి పెద్ద విషయం వరకు అన్నీ నేర్చుకున్న వారే మహాత్ములు.

ఇక్కడ మీరు బాగా అర్థం చేసుకోండి. పత్రి గారు చెప్పిన ప్రాథమికమైన చిన్న విషయాలు ఏమిటంటే? "శ్వాస మీద ధ్యాస" ధ్యానం, శాకాహార నియమాలు, పిరమిడ్లు నిర్మించడం. మరి వీటి ద్వారా  ఆత్మజ్ఞానాన్ని సంపాదించుకోవడమే పెద్ద విషయము. ఎందుకు జ్ఞానాన్ని బోధించాలి అంటే? పత్రి గారు పంచింది పెంచబడుతుంది అని చెప్పారు. నువ్వు ఏది పంచితే అదే నీకు పెరుగుతుంది కాబట్టి.

అన్నిటికంటే గొప్పది ఏది? అంటే జ్ఞానమే! ఆ జ్ఞానం తొందరగా పెరగాలంటే ఎవ్వరైనా సరే దాన్ని పంచాలి, అన్ని ఊళ్ళకి వెళ్లి మరీ పంచాలి. నువ్వు జ్ఞానాన్ని ఎంత పంచితే నీ జ్ఞానం ఒకటికి పదింతలు అవుతుంది. ఇది అర్థమయ్యే నేను, మా మేడం ఊరూరు తిరిగి అందరికీ జ్ఞానాన్ని బోధిస్తున్నాం.

ఈ వయసులో కూడా విశ్రాంతి లేకుండా తిరుగుతున్నాం. ఎందుచేతనంటే జ్ఞానం యొక్క విలువ మాకు తెలుసు, పత్రి గారు చెప్పింది మేము అర్థం చేసుకున్నాం.

జ్ఞానం పెరిగే కొద్దీ అది అగ్నిలా ప్రజ్వరిల్లుతుంది. ఆ జ్ఞానాగ్నిలో జన్మ జన్మల నుంచి ఉన్నటువంటి కర్మలన్నీ దగ్ధమవుతాయి. మీరు తెచ్చుకున్న ప్రారబ్ధ కర్మలూ దగ్ధమవుతాయి. మీరు ఈ జన్మలో చేసినటువంటి వర్తమాన కర్మలు కూడా దగ్ధమవుతాయి. ఎప్పుడైతే కర్మలే ఉండవో జన్మ లేని స్థితికి మీరు చేరుకుంటారు. చాలామందికి అవగాహనా లోపం వల్ల ధ్యానం చేస్తేనే కర్మలు పోతాయి అనుకుంటారు.

కానీ గుర్తుపెట్టుకోండి ధ్యానం చేస్తే కర్మలు పోవు, ధ్యానం చేస్తే ముందు జ్ఞానం వస్తుంది. ఆ జ్ఞానం పరాకాష్టకు చేరుకున్నప్పుడు, అపారంగా సంపాదించుకున్నప్పుడు ఆ జ్ఞానం ఒక అగ్నిలా ప్రజ్వరిల్లుతున్నప్పుడు ఆ జ్ఞానాగ్నిలో కర్మలన్నీ దగ్ధం అవుతాయి. ఇదే శ్రీకృష్ణ భగవానుడు చెప్పినటువంటి విషయం.

అందుచేత మేము ఈ జ్ఞానానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చాం. దాన్నే పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ జ్ఞానాన్ని ఊరూరు తిరిగి మరీ బోధిస్తున్నాం. ఎందుచేతనంటే పత్రి గారు తులసీదళం పుస్తకంలో ఇంకొక ముఖ్య విషయం చెప్పారు. “తీర్థంకర గోత్ర బంధం” అన్నారాయన. అంటే నువ్వు తీవ్ర సాధన చేసి జ్ఞానం సంపాదించుకొని, నీ కర్మలు దగ్ధం చేసుకుని మోక్షం సంపాదించుకుంటే సరిపోదు అన్నారు.

అవి చేసి నువ్వు పైకి వెళ్ళినా నీ పని పూర్తి చేశావు అని సర్టిఫికెట్ ఇవ్వరట. మరి ఏం చేయాలి? అంటే నువ్వు ఏ జ్ఞానాన్ని అయితే సంపాదించుకున్నావో, ఏ జ్ఞానం వల్ల అయితే నువ్వు మోక్షాన్ని పొందావో ఆ జ్ఞానాన్ని నువ్వు ఇతరులకు బోధించాలి. వారు కూడా మోక్షం పొందే ప్రయత్నం నువ్వు చేయాలి. అలా నువ్వు చేయగలిగితే అప్పుడు నీ జన్మ లక్ష్యం

పూర్తయిందని వాళ్ళు సర్టిఫికెట్ ఇస్తారు. లేకపోతే నిన్ను మళ్లీ భూమ్మీదకి పంపుతారు.

అందుచేత పత్రి గారు నువ్వు సంపాదించుకున్న జ్ఞానాన్ని ఇతరులకి బోధించు, ఇతరులకు నేర్పు. నువ్వు దాచుకోకు. అందరూ లాభం పొందేటట్టుగా అందరికీ అందించు. అది నీ ధర్మము అని చెప్పారు.

ఎందుచేతనంటే నువ్వు ఎలా ఆత్మవో వారందరూ కూడా ఆత్మలే. అందరూ ఒకే పరబ్రహ్మ నుంచి ఒకే పూర్ణాత్మ నుంచి వచ్చిన వారే. అంతా ఒకటే. వాళ్ళేదో వేరు అయినట్టు వాళ్ళకీ, నీకు సంబంధం లేనట్టు నువ్వు ప్రవర్తిస్తే నువ్వు ఇంకా సరైన జ్ఞానం పొందలేదు అని తెలుసుకోవచ్చు.

అందుచేత నీలాగే వాళ్ళు ఆ స్థాయికి రావాలని నువ్వు కృషి చేయాలి. నువ్వు ప్రయత్నం చేయాలి. చాలా మంది నన్ను అడుగుతారు. మీరు బాగా ఎదిగారు. ఇంచక్కా హాయిగా ఉండక ఎందుకు ఈ ఆరాటం? ఎందుకు ఈ తాపత్రయం? ఎందుకు ఇంత శ్రమ పడుతున్నారు అని అడుగుతూ ఉంటారు.

ఈ సృష్టి యొక్క నియమాలు వాళ్ళకి ఏం తెలుసు? అందుచేత నువ్వు తెలుసుకున్నది 10 మందికీ చెప్పాలి. స్కూల్లో చదివేటప్పుడు పిల్లలు క్లాసులో నేనే ఫస్ట్ రావాలి అనుకుంటారు. నాకే ఎక్కువ మార్కులు రావాలి, నేనే ఫస్ట్ ర్యాంక్ సంపాదించాలి అనుకుంటారు. కానీ పత్రి గారు ఏమంటారంటే? ఫస్ట్ ర్యాంకు నాకే రావాలి అనుకోవడం తప్పు, ఆ క్లాసులో చదువుతున్న వాళ్ళందరికీ రావాలి, నాకూ రావాలి అని చెప్పి అనుకోవాలన్నారు. ఎందుకంటే అంతా సమానమే. అందరికీ ఆ కోరిక ఉంటుంది, అందరూ నీలాంటి వాళ్లే, అందరూ ఆత్మలే.

అలాగే ఈ ఆధ్యాత్మికంలోకి వచ్చినా కూడా అదే భావంతో ఉండాలి. అందుకే సద్గురువులు ఎప్పుడూ కూడా శిష్యులు తనలా తయారవ్వాలనే కోరుకుంటారు. తన దగ్గర ఉన్నవి ఏమీ దాచుకోరు. అదే వాళ్ళ దగ్గర ఉన్న గొప్పతనం. అలా దాచుకోకుండా ఇస్తూ ఉంటే ఆ ప్రకృతి నుంచి వారికి

ఇంకా అందుతూనే ఉంటుందట. సృష్టిలో అపారమైన జ్ఞాన సంపద ఉంది, అది తరగదు, అది ఇంకా అలా వస్తూనే ఉంటుంది. అందుచేత గురువు దాచుకోనక్కర్లేదు, తన దగ్గర ఎంత ఉంటే అంత ఇచ్చేయడమే.

కొంత నేర్చుకుని అంతా నేర్చేసుకున్నాను అనుకోవడం చాలా తప్పు. నువ్వు ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవాల్సింది ఉంటూనే ఉంటుంది. అందుకే పత్రి గారు అంటారు శిష్యుడు ఒక్క అడుగు ముందుకు వెళ్తే గురువు 10 అడుగులు ముందుకు వెళ్తాడట. అంతేగాని గురువు అక్కడే ఉండిపోయి ఈ శిష్యుడు వాడి స్థాయికి రావడం కాదు. శిష్యుడు ఎప్పుడూ గురువు స్థాయికి రాలేడట.

అందుచేత గురువు ఏమీ దాచుకోవాల్సిన పని లేదు. నేను అన్నీ చెప్పేస్తే శిష్యుడు నన్ను మించిపోతాడు అని భయపడవలసిన అవసరమే లేదు. అందుకే పత్రి గారు మేడం, నేను ఉన్నప్పుడు ఒక సందర్భంగా ఏమన్నారంటే? వీళ్ళంతా ఇంకా కొత్తవి ఏవో కావాలంటారు. నా దగ్గర ఉన్నవన్నీ నేను చెప్పాను, ఇంక నేను చెప్పాల్సింది ఏముంది? అని అన్నారు.

అప్పుడు అర్థమైంది పత్రి గారు దాచుకోకుండా మనకు ఇవ్వడం వల్లే ఇప్పుడు మేము ఈ స్థాయికి ఎదగడానికి అవకాశం ఏర్పడింది అని. అలాంటి గొప్ప గురువుని పట్టుకున్నాం, మరి నిజంగా అదృష్టవంతులం.

అందుచేత అలా ప్రణాళిక ప్రకారం జీవించిన తర్వాత నాకు నిష్క్రమించే సమయం వచ్చింది అని చెప్పగలగడం మహాత్ముల లక్షణం. అలా మీరు ఒకానొక పాత్ర కోసం భూలోకంలో రంగ ప్రవేశం చేశారు. పాత్ర ముగిసినప్పుడు రంగం నుండి నిష్క్రమిస్తారు. ఆ నేర్పించే పని కూడా అయిపోయిన తర్వాత ఆ లోకాలకు చేరుకుంటారు. అంటే సత్యలోకవాసి అయిన మీరు భూలోక యాత్ర ముగియగానే సత్యలోకానికి తిరిగి వెళ్ళిపోతారు. దానితో జన్మ రాహిత్యం పొందుతారు. అంటే సర్వాత్మగా, సహసృష్టికర్తలుగా ప్రకృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు.

అప్పుడు మీరు ఆస్ట్రల్ ప్రభుత్వంలో పని చేస్తారు. ఎవరు ఏ జన్మలు తీసుకోవాలి? ఏ లోకంలో ఏ వృక్ష సంపద ఉండాలి? ఏ జంతు సంపద ఉండాలి? ఎలాంటి మత్స్య జాతి ఉండాలి? ఇలాంటి సృష్టి కార్యక్రమాలు చేస్తూ, చూసుకుంటూ ఉంటారు. అంటే సృష్టి విషయాలన్నీ చూసుకుంటారు. ఇక్కడ పత్రి గారు మనకి ఉండే ఇంకా కొన్ని సందేహాలు నివృత్తి చేశారు.

ఇప్పుడు చూడండి ఇంచుమించు అందరి యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే? మోక్షం వస్తే సరిపోతుంది. ఇంకేమీ లేదు, భగవంతుడిలో కలిసిపోతాం, ఇంక మన పాత్ర ఏమీ లేదు అని భావిస్తారు.

కానీ పత్రి గారు ఏం చెప్పారంటే? నువ్వు మోక్షం పొందినా కూడా నీ పని ఇంకా పూర్తి కాదు. నువ్వు భూలోకంలో అంటే మాయా లోకంలో ఉండే పని పూర్తి చేసుకున్నావు అంటే మాయ నుంచి బయట పడ్డావు. మాయను జయించావు. కానీ ఎప్పుడైతే నువ్వు మోక్షాన్ని పొందుతావో నువ్వు ఇంకా ఉంటావు. నీ పని ఇంకా ఉంది. మాయలేని ప్రపంచంలో ఉంటావు.

ఒక పూర్ణాత్మ ఎలాంటి పనులు చేస్తూ ఉంటుందో నువ్వు కూడా అలాంటి పనులే చేస్తూ ఉంటావు. నువ్వు ఎలా సృష్టింపబడ్డావో, నువ్వు కూడా నీలోంచి అంశాత్మలను సృష్టిస్తూ ఉంటావు. వారి బాగోగులు చూసుకుంటూ ఉంటావు. ఒక స్త్రీ  పిల్లల్ని ఎలా కంటుందో, ఆవిడ కన్న బిడ్డ మళ్లీ ఒక స్త్రీగా ఎదిగి తాను మళ్లీ పిల్లల్ని ఎలా కంటుందో ఇదీ అంతే.

అందుచేత మనం చేయవలసిన వాటి గురించి చాలా అద్భుతంగా వివరించారు పత్రి గారు. చాలామందికి నా భవిష్యత్తు ఏంటండి అనే సందేహం ఉంటుంది. నా భవిష్యత్తులో ఏం జరుగుతుంది? నేను ఏం చేయాలి? ఇవన్నీ అంతు పట్టని ప్రశ్నలు. ఈ సందేశంలో చాలా చాలా స్పష్టం గా మనం చేయవలసిన దాని గురించి, భవిష్యత్తులో మనం సాధించవలసిన దాని గురించి పత్రి గారు చాలా బాగా వివరించారు.

పత్రీజీ ఇంకా ఏం చెప్పారంటే

**"ఈ శరీరం అనే విస్తరిలో ఉన్న జవసత్వాలు, బల వీర్యాదులను బాల్య, యవ్వన సమయంలో కామ, క్రోధాది అరిషడ్ వర్గాలనే రాక్షసులకు నివేదించి, వారు పీల్చి పిప్పి చేసిన తర్వాత ఆ నిర్వీర్య దేహాన్ని ముసలితనంలో భగవంతునకు అంటే ఆత్మకు అర్పిస్తే ఎలా ఉంటుంది? ఆలోచించండి". ఇదే చాలా ఆశ్చర్యం కలిగించే విషయం.**

ఇక్కడ ఈ శరీరాన్ని భోజనం చేయడానికి వేసే విస్తరాకుతో పోల్చడం జరిగింది. ఆ విస్తరాకులో ఆహ్వానితులకు రకరకాల పదార్థాలు వేసి వడ్డిస్తారు. కానీ ఈ శరీరం అనే విస్తరిలో వడ్డించే ఉన్నాయి. ఏమి ఉన్నాయి? జవసత్వాలు, శక్తి సామర్థ్యాలు, బల వీర్యాధులు. శరీరానికి బలం ఉంది. వీర్యం అంటే అదీ శక్తే. వీర్య శక్తి తగ్గిపోతే సంసారం కూడా చేయలేడు.

మరి బాల్య దశలో, యవ్వన దశలో పుష్టి గా ఉండే వీటిని మానవుడు ఎవరికి నివేదిస్తున్నాడు? అర్పిస్తున్నాడు? అంటే కామ, క్రోధాది అరిషడ్ వర్గాలనే రాక్షసులకు నివేదిస్తున్నాడు. ఈ అరిషడ్ వర్గాల్ని కామము, క్రోధము లోభము, మోహము, మదము, మాశ్చర్యము లాంటి వాటిని రాక్షసులతో పోల్చాడు.

రాక్షసులు ఎవరు? అంటే ఎదుటి వాళ్ళని నాశనం చేసైనా సరే తమ ఆనందాన్ని చూసుకుంటారు. ఎదుటి వాళ్ళ రక్తంతో వాళ్ళు సంబరాలు చేసుకుంటారు. అలా ఈ అరిషడ్ వర్గాలు అనే రాక్షసులు ఏం చేస్తున్నాయి అంటే? జవ సత్వాల్ని, బలవీర్యాధుల్ని పీల్చి పిప్పి చేసేస్తున్నాయి.

ఈ బాల్యము, యవ్వనము అయిపోయాక ఈ జవసత్వాలు, బల వీర్యాధులు నీరసపడిపోతాయి, నిర్వీర్యం అయిపోతాయి, దేనికీ ఉపయోగ పడవు. అలా నిర్వీర్యమైన దేహానికి ముసలితనం వచ్చేస్తుంది. ఆ శరీరంలో ఉన్న శక్తి అంతా కోల్పోయాక ఆ శరీరాన్ని భగవంతునకు అంటే ఆత్మకు

అర్పిస్తే అంటే ఆత్మ లాభానికి, ఆత్మ ఉన్నతికి, ఆత్మ ఎదుగుదలకు ఉపయోగించాలని చూస్తే.. పీల్చి పిప్పి చేయబడినటువంటి ఆ ముసలి దేహం ఏం చేస్తుంది చెప్పండి!

ఆ దేహంతో ధ్యానం చేయించాలని మీరు అనుకుంటే కుర్చీలో కూర్చోలేరు, సోఫాలో కూర్చోలేరు, కింద కూర్చోలేరు, నడవ లేరు, ధ్యానంలో కూర్చోబెడితే శరీరం నా వల్ల కాదు అంటుంది. డొక్కు అయిపోయింది, ఇంకేం చేయగలదు? ధ్యానం నుంచి లేచిపోతూ ఉంటుంది. తట్టుకోలేక కదిలిపోతూ ఉంటుంది. ఇంద్రియాలు శక్తిని కోల్పోతాయి, మాట స్పష్టంగా ఉండదు, చూపు సరిగ్గా ఉండదు, సరిగ్గా వినబడదు. కానీ భగవంతుని చేరుకోవాలి, మోక్షాన్ని పొందాలి, ఈ దుఃఖం నుంచి బయట పడాలి అని ఎంతో ఆరాటం ఉంటుంది. ఆశతో వస్తారు.

వాళ్ళు అన్ని రకాల శక్తులు ఉన్నటువంటి సమయంలో ఆ దేహాన్ని రాక్షసులకు అర్పించారు. రాక్షసులు దాన్ని పీల్చి పిప్పి చేశాక ఇప్పుడు తీసుకొచ్చి దేవుడికి అర్పిస్తారట. ఆహా! ఎంత తెలివైనోళ్ళండి వీళ్ళు. ఒక్కసారి ముసలోళ్ళని గమనిస్తే మీకు అర్థమవుతుంది.

మీరు గమనించారో లేదో మన భీమవరం క్లాసులకి 70 ఏళ్ళ పైబడిన వారికి ప్రవేశం లేదు అని కూడా వ్రాశాం. ఎందుకు వ్రాశామంటే? ధ్యానంలో రెండేసి గంటలు, మూడేసి గంటలు కూర్చోబెడతాం. వాళ్ళు అరగంట కూడా కూర్చోలేరు.

చిటికెన వేలు చూపెడతారు. ఆ జనం మధ్యలో నుంచి వాళ్ళందరినీ డిస్టర్బ్ చేసుకుంటూ, తలుపు చప్పుడు చేసుకుంటూ వెళ్తారు. మళ్లీ వచ్చి అందరినీ డిస్టర్బ్ చేస్తారు. అలాంటి వాళ్ళు నలుగురు ఉంటే చాలు. ఆ హాల్లో ఉన్న 400 మందికి ఇబ్బంది! ఎందుకు అంటే వాళ్ళ దగ్గర జవసత్వాలు

లేవు. ఆ శక్తి లేదు. ఆరాటం ఉంటుంది. కానీ ఏం చేయగలరు వాళ్ళు? వాళ్ళకి తెలుసు ధ్యానం చాలా మంచిదని. కానీ శరీరానికి ఆ శక్తి ఉండదు. వాళ్ళు కూర్చోలేరు, ఎవరిని కూర్చోనివ్వరు. అందుకే ఆ షరతు పెట్టాం .

ఈ ఉపమానంలో అర్థం ఏమిటంటే ఆ భగవంతుని పొందాలనుకున్న వారు అంటే ఆత్మ సాక్షాత్కారం పొందాలనుకున్నవారు షిరిడీ బాబా చెప్పినట్టు శరీరంలో ఈ శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడే, ఆ బలవీర్యాదులు ఉన్నప్పుడే వాటిని భగవంతునికి అర్పించాలి అంటే ఆత్మకు అర్పించాలి. అంటే ఆత్మ సాక్షాత్కారం పొందడానికి కావలసినవన్నీ చేయాలి.

ధ్యానం చేసి సరిపెట్టడం కాదు. తీవ్రంగా "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేస్తూ, ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదువుతూ, ఈ ఆత్మజ్ఞానం కోసం బోధించే సందేశాలు వింటూ, ఈ మార్గంలో చేయగలిగిన సేవలు చేయాలి.

ఇప్పుడు మన వాళ్ళు ఎంతో మంది, ఎన్నో రకాలుగా ఈ జ్ఞాన మార్గంలో ఎవరు చేయగలిగినటువంటి సేవలు వాళ్ళు చేస్తున్నారు. ఒక్కొక్కళ్ళు ఒక్కో రకమైన సేవ చేస్తున్నారు. మరి ముసలోళ్ళు ఏమైనా చేస్తారా? చేయలేరు. వాళ్ళ దగ్గర ఆ శక్తి సామర్థ్యాలు ఉండవు. ఏమైనియ్యి? ఈ కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్ వర్గాలకి నివేదించారు. అలాంటి రాక్షసులకి నివేదించారు. అవి శుభ్రంగా వీటిని పిల్చి పిప్పి చేసేసాయి.

ఇప్పుడు తీసుకొచ్చి ఆ పనికి రాని దేహాన్ని ఆ భగవంతుడికి అంటే ఆత్మకి నివేదించాలనుకుంటే ఎలా వీలవుతుంది చెప్పండి! దీని అర్థం ఏమిటంటే! యవ్వనంలోనే శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడే వాటిని భగవంతునికి అంటే ఆత్మకు నివేదిస్తే ఆ ఆత్మ సాక్షాత్కారం పొంది జీవితంలో ఈ దుఃఖం నుంచి శాశ్వతంగా బయట పడతారు.

ఇంకా చాలా సమయం ఉంది, ఇంకా తర్వాత చేయొచ్చు అనుకుంటూ నిర్లక్ష్యం చేస్తే నష్టపోయేది మీరే. ఇంకొక 100 జన్మలు ఎత్తినా కూడా చివరికి మీరు చేయవలసింది ఇదే! ఈ ధ్యానం చేస్తూ, జ్ఞానం సంపాదించుకుంటూ చివరకు ఆత్మ సాక్షాత్కారం పొందాలి. అందుకోసమే ఈ దేహాన్ని మీరు తీసుకున్నారు. మీరు స్త్రీ అవ్వనివ్వండి, పురుషుడు అవ్వనివ్వండి ఎవరైనా సరే బాల్య, యవ్వన దశలు ప్రతి ఒక్కరికీ ఇవ్వబడ్డాయి. ఆ యవ్వన దశలోనే దుఃఖ నివారణకు చేయవలసినవన్నీ చేయడానికి ప్రాముఖ్యం ఇవ్వాలి. వాళ్ళే తెలివైనవాళ్ళు.

అంతే తప్ప ఆ యవ్వన దశలో నువ్వు 100 కోట్లు సంపాదించు, 1000 కోట్లు సంపాదించు. ఎవడికి కావాలి? ఆ దేహం పోగానే ఆ కోట్లు ఏమీ ఉండవు. లేకపోతే ఏదైనా ఒక పెద్ద పదవి సంపాదించావు అది చెప్పుకోవడానికి ఉంటుంది కానీ అది ఎన్నాళ్ళ ఉంటుంది? నీ జీవితం అంతా దానికి అర్పించేస్తావు. పదవులకు అర్పించే బదులు భగవంతునికి అర్పించు, నువ్వు దుఃఖం నుంచి బయట పడతావు. ఆత్మకు అర్పించడం మానేసి అన్నిటికీ అర్పిస్తూ అలంకరించుకుని షో చేస్తారు.

మా చిన్నప్పుడు సావిత్రి, జమున టాప్ హీరోయిన్స్. మంచి క్రేజ్ ఉండేది. జమున అంటే అప్పుడు కుర్ర కారంతా బాగా ఎగబడేవారు. ఆ జమునని ఈ మధ్య చూస్తే గుర్తుపట్ట లేకుండా అయిపోయింది. అటువంటి యవ్వనాన్ని ఏం చేశారు వాళ్ళు? షో చేశారు, డబ్బు సంపాదించారు, చివరికి ఆ డబ్బూ లేదు, ఆ యవ్వనమూ లేదు, ఆ అందమూ లేదు, అన్నీ పోయాయి.

ఇటువంటివన్నీ మనం గమనిస్తే భగవంతుని మీద అంటే ఆత్మ మీద మనకు శ్రద్ధ ఇంకా పెరుగుతుంది. కండలు తిరిగే పహిల్వానులంతా కూడా ఏదో రకమైన జబ్బుతో మూల పడిపోయారు. మైక్ టైసన్ లాంటి

వాడు కూడా మూల పడిపోయాడు. ఈ బలము, ఈ యవ్వనము ఇవన్నీ కొంతకాలమే ఉంటాయి.

అన్నీ అయిపోయాక అప్పుడు అడుగుతారు. ఏం చేయమంటారండి అని? పెద్ద ఏదో చేసేసేవాళ్ళలా అడుగుతారు. ఉన్నప్పుడు మానేసి అన్నీ అయిపోయాక అడిగితే ఎవడేం చెప్తాడు వీళ్ళకి. కాసేపు కూర్చోలేరు, పడుకోలేరు.

అందుచేత కనీసం ఇప్పుడైనా కాస్తో, కూస్తో జవసత్వాలు మీ దగ్గర ఉంటే వాటిని భగవంతునకు అంటే ఆత్మకు నివేదించండి, ఆత్మజ్ఞానం సంపాదించడానికి ఉపయోగించండి. ఈ జ్ఞానాన్ని 10 మందికి బోధించడానికి కృషి చేయండి. ఈ మార్గంలో మీరు చేయగలిగిన సేవ చేయండి, అవే మీకు లాభిస్తాయి, మీ కూడా వస్తాయి.

ఈ ఉపమానంలో ఎంతో అర్థం ఉందండి. నీ కామ క్రోధాది అరిషడ్ వర్గాలను రాక్షసులతో పోల్చారు. నీ దేహాన్ని విస్తరితో పోల్చారు. నిర్వీర్యమై పోయిన దేహంతో అంటే ముసలితనం వచ్చాక, అన్నీ అయిపోయాక ఈ మార్గంలోకి వస్తారు. ఏంటి ఉపయోగం?

యవ్వనంలో ఉన్నటువంటి కుర్రోళ్ళని కానీ, అమ్మాయిలని కానీ ధ్యానం చేయండిరా అని చెప్తే ఏమంటారు? మీ వయసు వచ్చాక చేస్తాం అంటారు. పెద్ద వయసు వచ్చేసాక చెయ్యలేమని అనుభవంతో చెప్తూ ఉంటే వాళ్ళు మీ వయసు రావాలంటారు.

ఎంజాయ్ చేసే వయస్సులో ఎంజాయ్ చెయ్యడం మానేసి ముక్కు మూసుకుని కూర్చోవడం ఏమిటి అంటారు, ఇలా ఉంది ఇప్పటి ప్రపంచం. అన్నీ అయిపోయాక నేను కూర్చోలేక పోతున్నాను, నేను వ్రాసుకోలేక పోతున్నాను, నాకు వింటుంటే అర్థం కావట్లేదు, నాకు సరిగ్గా కనబడట్లేదు అంటారు. అందుచేత ఇప్పుడైనా మేలుకోండి, ఉన్న శేష జీవితాన్ని భగవంతుడికి అంటే ఆత్మకి నివేదించండి.

పత్రీజీ చెప్పిన ఇంకొక విషయం

## "తనను తాను తెలుసుకోకుండా ఎన్నో తెలుసుకోవడానికి మానవులు ప్రయత్నిస్తున్నారు". ఇదే ఆశ్చర్యకరమైన విషయం.

మీరు చూడండి రమణ మహర్షి ఆయన దగ్గరికి ఎవరు ఏ సమస్యతో, ఏ కష్టంతో, ఏ బాధతో వెళ్ళినా నువ్వు ఎవరో తెలుసుకో! అనేవారు. అస్తమాను ఇదే అంటుంటే విన్నవారు ఈయనేంటి? అన్నిటికీ ఆ విషయమే చెప్తున్నారు. ఈ మాత్రం దానికి ఆయన దగ్గరికి వెళ్ళడం ఏమిటి? అని కూడా అనుకునేవారట.

ఆయన ఉపన్యాసాలు చెప్పేటప్పుడు, ఆయన సందేశాల ద్వారా నువ్వు ఆత్మవు అని చెప్పేవారు. అప్పుడు వాళ్ళకి నేను ఆత్మను అన్నది తెలుస్తుంది. నువ్వు ఎవరు? అంటే ప్రతి ఒక్కరు నేను ఆత్మను అని చెప్తారు. అంటే ఈ విషయం తెలిసున్నట్టేగా!

సరే ఇప్పుడు మీకు కష్టం వచ్చింది. నేను ఆత్మను అని తెలుసు కున్నారు. ఆ కష్టం పోతుందా? లేకపోతే ఆ సమస్య రాకుండా ఉంటుందా? కొంచెం ఆలోచించండి! ఆ విషయం తెలుసుకున్నంత మాత్రాన సమస్య తీరినప్పుడు ఏ సమస్యతో వచ్చినా రమణ మహర్షి నువ్వెవరో తెలుసుకో అనే మాటే ఎందుకు చెప్పేవారు? ఆలోచించండి!

ఇక్కడ గమనిస్తే ఊరికే విన్నంత మాత్రాన ప్రయోజనం లేదు. నువ్వెవరో అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి అది ముఖ్యం. అనుభవ పూర్వకంగా తెలుసుకోవడమే ఆత్మ సాక్షాత్కారం పొందడం.

అంతేకాదు నువ్వు ఎప్పుడైతే నేను ఆత్మను అన్న విషయం తెలుసుకున్నావో ఈ కనిపిస్తున్న ఈ దేహం నేను కాదు అన్నది అర్థమవుతుంది. ఈ దేహాలు చూస్తున్నప్పుడు అంతా వేరు వేరు అన్నట్టుగా అనిపిస్తూ ఉంటుంది. అంతా వేరు అనుకుంటే మీ ప్రవర్తన ఒక రకంగా ఉంటుంది. అంతా ఒకటే

అనుకుంటే మీ ప్రవర్తన ఇంకో రకంగా ఉంటుంది. వేరు వేరు అనుకోవడం వల్లే అరిషడ్ వర్గాల ప్రభావం మీ మీద ఎక్కువగా ఉంటుంది.

ఈ అరిషడ్ వర్గాల ప్రభావం ఎక్కువగా ఉంటే ఈ కోరికలు, ఈర్ష్యా, ద్వేషాలు, ఈ మమకారాలు ఇలాంటివన్నీ ఉండడం వల్ల మీకు తెలియకుండానే సృష్టి విరుద్ధమైన పనులు చేస్తూ కష్టాలు తెచ్చుకుంటారు. కష్టాలు వచ్చినప్పుడు భరించలేక బాధపడుతున్నారు. అప్పుడు ఎవరో ఒకరి దగ్గరికి దేవుడి దగ్గరికో, గురువు దగ్గరికో పరిగెడతారు.

ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది? అందరూ వేరనుకుంటూ చేసే కర్మల వల్ల. ఎందుకు అనుకున్నావు? ఈ దేహాలను చూసి. మరి నువ్వు నిజంగా దేహమా? కాదు. మరి నువ్వు ఆత్మ అన్నది ఎలా తెలుస్తుంది? అజ్ఞానం పోయి, జ్ఞానం వస్తే తెలుస్తుంది. అందుచేతే నువ్వు ఆత్మ సాక్షాత్కారం పొందితే సమస్త దుఃఖాల్లోంచి బయట పడతావు అని ఆ యోగులు, గురువులు, పెద్దవారు చెప్తూ ఉంటారు.

కానీ మానవుడు అది తప్ప అంటే తానెవరో తెలుసుకోవడం తప్ప ఈ ప్రపంచంలో ఉన్న ఎన్నిటినో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఎన్ని తెలుసుకున్నా దుఃఖం మటుకు పోవట్లేదు. కొత్తవి ఎన్నో కనిపెడుతున్నారు, ఎన్నెన్నో తెలుసుకుంటున్నారు, రీసెర్చ్‌లు చేస్తున్నారు. ఎన్ని తెలుసుకున్నా తనని తాను తెలుసుకోకుండా దుఃఖంలో నుంచి బయట పడలేరు.

ఇప్పుడు ఈ సెల్ ఫోన్లు రావడం వల్ల ఈ యూట్యూబ్ అని, ఫేస్ బుక్ అని, వాట్సాప్ అని ఎప్పుడూ తెలియనివి ఎన్నెన్నో తెలుసుకుంటున్నారు. వాటిలో ఎన్నో చూపిస్తున్నారు. కానీ దుఃఖం మట్టుకు అలాగే ఉంటుంది. ఎక్కడా మార్పు రావట్లేదు. ఎందుకు రావట్లేదు అంటే! ఎన్ని తెలుసుకున్నా తనని తాను తెలుసుకోకపోవడం వల్లే.

ఇదంతా ఎప్పుడు అర్థమవుతుంది అంటే నేను ఆత్మను అన్నది

అర్థమైనప్పుడే బాగా అర్థమవుతుంది. అక్కడే ఆ పైలోకవాసులు చెప్తారు నువ్వు ఎన్ని చేసినా ఉపయోగం ఏంటి నాయనా! క్రిందకు వెళ్ళాక కనీసం ఈసారైనా నువ్వు ఎవరో తెలుసుకో! అది తెలుసుకోకపోవడం వల్లే అంతా వేరు వేరు అనుకుంటూ చేయకూడని పనులు చేస్తూ ఈ కష్టాలు తెచ్చుకుంటున్నావు అని చెప్తారు.

కొంచెం ఆలోచించండి ప్రపంచంలో ఎన్నో దేశాల్లో ఎన్నో కోట్ల మంది జనం ఉన్నారు. అందులో హింస చేసేవారే ఎక్కువ శాతం ఉన్నారు. తన ఆనందం కోసం ఆ కోళ్ళను, మేకలను చంపి శుభ్రంగా భక్షిస్తున్నారు, ఆ రుచిని ఎంజాయ్ చేస్తున్నారు. కానీ తన నోటి రుచి కోసం వాటిని ఎంత దారుణాతి ధారుణంగా హింస పెడుతున్నారో వీరికి అర్థం కావట్లేదు. దాని ఫలితంగా రోగాల రూపంలో నరకం అనుభవించవలసి వస్తుందని తెలుసుకోలేక పోతున్నారు.

ఎందుచేతనంటే సృష్టిలో ఉన్న ఏర్పాటు వల్ల అవి తిన్న వెంటనే, ఆ పాపం చేసిన వెంటనే కష్టం రాదు. ఎందుచేతనంటే సృష్టి వాడిని వాడు సరిచేసుకోవడానికి కొంత అవకాశం ఇస్తుంది. అది పరాకాష్టకు చేరినప్పుడు ఇంకా వాడికి పూర్తిగా అర్థం కానప్పుడు వాడికి అర్థమవ్వడం కోసం, శిక్ష వేస్తుంది. దాన్నే పాపం పండింది అంటారు. అప్పుడు కష్టం వస్తుంది. అప్పుడు కూడా వాడిలో మార్పు రాకపోతే ఇంకా పెద్ద కష్టం వస్తుంది. ఏదైతే చివరికి ఆలోచిస్తాడు, ఎవరో ఒకరి ద్వారా వింటాడు, విని అర్థం చేసుకుని అది ఆచరిస్తాడు. అలా తనని తాను అనుభవపూర్వకంగా తెలుసుకున్నప్పుడే దుఃఖం నుంచి బయటపడతాడు.

అసలు భూమి మీదకి తనని తాను తెలుసుకోవడానికే ప్రణాళిక వేసుకుని వస్తారు. వచ్చాక ఎన్ని రకాలు తినాలో, ఎన్ని వెరైటీలు చేసుకోవాలో, అన్నీ తెలుసుకుంటున్నారు. ఏదో కొత్తది కనిపెట్టి నేను కనిపెట్టాను అంటారు.

కొత్త వంటకం కనిపెడతారు, కొత్త కథ రాస్తారు, కొత్త మోడల్లో సినిమా తీస్తారు. ఆటల్లో కొత్త టెక్నిక్ తెలుసుకుంటారు.

మీరు గమనిస్తే పూర్వం చేసే ప్రయాణానికి ఇప్పుడు చేసే ప్రయాణానికి ఎన్నో మార్పులు వచ్చాయి. పూర్వం కూర్చునే ప్రయాణం చేసేవారు. ఇప్పుడు పడుకొని కూడా వెళ్తున్నారు. ఆ పడుకోవడంలో కూడా ఎన్నో రకాలు. స్లీపర్లు, ఏసీలు. ఏసీలో కూడా ఎన్నో రకాలు. ఇంకా వేగవంతంగా ప్రయాణం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. ఎన్ని మార్పులు వస్తున్నాయో చూడండి.

ఇలా ఎన్నెన్నో తెలుసుకుంటున్నారు, ఎన్ని తెలుసుకున్నా మానవుడికి దుఃఖం మటుకు పోవట్లేదు. ఈ రాగద్వేషాలు, ఈ అహంకార మమకారాలు పోవట్లేదు. ఇవన్నీ ఎప్పుడు పోతాయి? నువ్వెవరో నువ్వు తెలుసుకున్నప్పుడు. అందుకే పెద్దలు తనను తాను తెలుసుకోకుండా ఎన్నో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అదే ఆశ్చర్యకరమైన విషయం అంటున్నారు.

అందుచేత ఇప్పుడైనా మీరు ఎవరో? అనుభవపూర్వకంగా తెలుసుకోవడానికి ప్రయత్నించండి. కృషి చేయండి. నేను ఆత్మను అని మీకు అనుభవపూర్వకంగా తెలిసిందా? లేదా? అన్నది ఎలా తెలుస్తుందంటే? నేను ఆత్మ అన్నట్టుగా మీరు జీవించగలిగితే మీరు తెలుసుకున్నట్టే. మీరు దేహం అన్నట్టుగా జీవిస్తే ఇంకా తెలుసుకోలేదనే లెక్క.

మీరు చేసే ప్రతి పనిలో ఆత్మకి మీరు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వగలిగితే మీరు నేను ఆత్మ అన్నట్టుగా జీవిస్తున్నట్లు లెక్క. ఆ స్థితికి ప్రతి ఒక్కరు రావాలి. అలా జీవించగా, జీవించగా ఇంక ఆత్మ గురించి తప్ప ఇంకొక ఆలోచన లేని స్థితికి మీరు చేరుకున్నప్పుడు అనుకోకుండా ఆ ఆత్మ సాక్షాత్కారం కూడా మీరు పొందగలుగుతారు.

ఇంక అంతకన్నా భూమ్మీద చేయవలసిన పని కూడా ఏమీ ఉండదు.

# పరబ్రహ్మ గొప్పతనం

ఎవరైనా పూర్వజన్మ పుణ్యం ఉంటేనే ఈ ధ్యానంలోనికి రాగలరు. ధ్యానం అంటే ఏదో కళ్ళు మూసుకుని కూర్చోవడం కాదు. ఎందుకంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు రాత్రి అంతా కళ్ళు మూసుకుని నిద్రపోతున్నారు మరి వారు అంతా అదృష్టవంతులు ఎలా అవుతారు?.

ధ్యానంలో కళ్ళు మూసుకుని ఉండటం అంటే సాక్షాత్తు భగవంతునితో ఉండటం, ఆ భగవంతుని మీద దృష్టి ఉంచటడం, భగవంతునికి దగ్గర అవడం. అందరూ ధ్యానంలో ఆశ్రయించే 'భగవంతుడు' అంటే 'ఆత్మ' అంటే 'పరబ్రహ్మ' అని చెప్పడం జరిగింది.

అందుచేత మీరు కళ్ళు మూసుకుంటే ఆ పరబ్రహ్మను ఎలా ఆశ్రయిస్తారో తెలుసుకుందాం.

అందరూ మానవులే. మానవుడు అంటే మూడుగా చెప్పుకోవచ్చు

1. శరీరం, 2. మనసు, 3. ఆత్మ.

గమనిస్తే శరీరం లోపల మనసు ఉంది, మనసు లోపల ఆత్మ ఉంది. ఆత్మ అంటే పరబ్రహ్మ అని పత్రి గారు జ్ఞాన నవరత్నాలలో చెప్పారు.

ఆ పరబ్రహ్మ ఎవరో మనం తెలుసుకుందాం. లోకంలో ఎందరో దేవుళ్లను పూజిస్తుంటారు. వారిలో గొప్పవారైన త్రిమూర్తులు అంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. వీరి ముగ్గురు కన్నా పరబ్రహ్మ గొప్పవాడు.

ఈ దేవుళ్ళకి పరబ్రహ్మకి ఎన్నో బేధాలు ఉన్నాయి ఎందుచేతనంటే? దేవుళ్ళు ఎంతో మంది ఉన్నారు కానీ ఆ పరబ్రహ్మ ఒక్కడే! దేవుళ్లకు భార్యలు ఉన్నారు కాని పరబ్రహ్మ ఒక్కడే. దేవుళ్లకు పేర్లు ఉన్నాయి, రూపాలు ఉన్నాయి కానీ ఆ పరబ్రహ్మకు పేర్లు లేవు, రూపం లేదు.

దేవుళ్లకు ప్రదేశాలు ఉన్నాయి ఆ పరబ్రహ్మ అంతటా ఉన్నాడు.

అందుకే చూడండి శివుడు కైలాసంలో ఉంటాడు, విష్ణువు వైకుంఠంలో ఉంటాడు, బ్రహ్మ బ్రహ్మ లోకంలో ఉంటాడు అని చెప్పుకుంటాం.

ఇంకా చూస్తే దేవుళ్ళు పరిమిత శక్తి కలవారు, కానీ పరబ్రహ్మ అపరిమిత శక్తి కలవాడు.

ఉదాహరణకు పూర్వకాలంలో ఋషులు, రాక్షసులు తపస్సు చేసేవారు. తపనతో చేసేది ఏదైనా తపస్సు అవుతుంది. ఋషుల యొక్క తపన మోక్షాన్ని పొందటం, రాక్షసుల యొక్క తపన గొప్పవారు కావాలని, వరాలు పొందాలని, మరణం లేని జీవితం కావాలని  ఘోరమైన తపస్సు చేసేవారు.

వారి తపస్సుకు మెచ్చి దేవుళ్ళు ప్రత్యక్షమయ్యేవారు. అలా ప్రత్యక్షమై నీ తపస్సుకు మెచ్చాను ఏ వరం కావాలో కోరుకో అని అన్నప్పుడు రాక్షసులు చావులేని వరం కావాలి అని కోరుకునేవారు .

అప్పుడు దేవుళ్ళు ఈ వరం తీర్చే శక్తి మాకు లేదు ఇంకేదైనా కోరుకో అనేవారు. ఇక్కడ కొంచెం ఆలోచిస్తే ఇంకేదైనా కోరుకో అన్నారంటే వారి శక్తి ఎంతో మనకి అర్థమవుతుంది, ఎందుకంటే వారి శక్తికి మించిన వారే ఆ పరబ్రహ్మ.

ఆ పరబ్రహ్మ సృష్టిని సృష్టించినప్పుడు ఒక నియమం పెట్టాడు అదేమిటంటే పుట్టినవాడు ఎవరైనా మరణించవలసినదే, ఆఖరకు దేవుళ్ళైనా సరే ఎవరైతే సృష్టించబడతారో వారు అంతం అయిపోవాలి అని రూల్ పెట్టాడు. ఆ పరబ్రహ్మ రూల్ ని అతిక్రమించడానికి ఆ దేవుళ్లకు కూడా అధికారం లేదు అంటే ఇక్కడ మనకి అర్థమవుతుంది దేవుళ్ళు పరిమిత శక్తి కలవారని.

ఉదాహరణకు షిరిడి బాబా సాయి సచ్చరిత్రలో ఉన్నది ఏమిటంటే ఒక భక్తుడు దగ్గుతో బాగా బాధపడుతూ ఆ దగ్గును తగ్గించమని సాయిబాబాను ప్రార్థించాడు. అలా ప్రార్థించినప్పుడు అతనికి ఆ దగ్గు తగ్గింది. కానీ ఆ

దగ్గును బాబా తీసుకొని బాబా తాను బాధపడ్డాడు. ఇక్కడ చూస్తే బాబా దేవుడే కదా? అతనికి దగ్గు తగ్గించవచ్చు కదా? కానీ తగ్గించలేక ఆ బాధను తాను  తీసుకున్నాడు. ఎంతో శక్తి గల దేవుడు అయినా ఎందుకు తగ్గించలేకపోయాడు అని ఆలోచించాలి.

ఇక్కడ మనం గమనిస్తే అసలు ఆ భక్తుడికి దగ్గు ఎందుకు వచ్చింది? అని ఆలోచించాలి, అంటే అతను చేసిన పాపం ఉంది కాబట్టి. గతంలో ఎవరినో  బాధ పెట్టాడు, కాబట్టి దాని ఫలితమే ఇప్పుడు దగ్గు రూపంలో అనుభవిస్తున్నాడు.

ఒకరకంగా చెప్పాలంటే దగ్గుని అనుభవించడం కాదు, శిక్షని అనుభవిస్తున్నాడు. చేసిన తప్పుని అనుభవిస్తున్నాడు. మరి అసలు శిక్ష ఎందుకు పడింది? అంటే ఆ పరబ్రహ్మ నియమం. లోకంలో ఎవరు తప్పు చేసినా వారు ఆ శిక్షను  అనుభవించవలసిందే! అదే పరబ్రహ్మ యొక్క నియమము.

ఆ పరబ్రహ్మ యొక్క నియమాలు ఉల్లంఘించే శక్తి ఆ దేవుళ్లకు కూడా లేదు అంటే దేవుళ్ళ యొక్క శక్తి పరిమితమే! అందుచేత ఆ పరబ్రహ్మ వేసిన శిక్షను రద్దు చేసే అధికారము దేవుళ్ళకు లేదు కానీ ఆ పరబ్రహ్మ చిన్న వెసులుబాటు ఇచ్చారు.

అది ఏమిటంటే ఈ దేవుళ్ళు ఎవరైనా భక్తులకు పడిన శిక్ష తొలగించాలి అంటే ఆ శిక్షను వారు తీసుకోవాలి. అదే  ఇక్కడ షిరిడి సాయిబాబా చేసింది, అందుకే తప్పులు, పాపాలు చేయకూడదు, కష్టాలు తెచ్చుకోకూడదు.

పరబ్రహ్మ సృష్టిని సృష్టించినవాడు, అలాగే దేవుళ్ళు సృష్టింపబడినవారు.

దేవుడు అంటే ఇష్టం ఉన్నవారు పాపాలు చేయకూడదు సృష్టి అనేది కొన్ని నియమాలు, ధర్మాలు, సిద్ధాంతాలతో నడపబడుతుంది, ఆ పరబ్రహ్మ

ఏర్పాటును బట్టి నడపబడుతుంది, అందుచేత షిరిడీ బాబా ఆ ధర్మాలను అమలు చేసారు.

చూడండి మన దేశ రాజ్యాంగాన్ని ప్రెసిడెంట్, ప్రైమ్ మినిస్టర్, మిగతా మినిస్టర్స్ ఎలా నడిపిస్తున్నారో అలానే సృష్టిలో కూడా దేవుళ్ళు బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు నడిపిస్తున్నారు. బ్రహ్మ అంటే సృష్టి చేసే వారు, విష్ణువు అంటే పోషించేవారు, శివుడు అంటే లయం చేసేవారు.

ఇవి అన్ని శక్తులే, సత్య సాయి బాబా వారిని కూడా ఎంతోమంది ప్రార్థిస్తుంటారు ఎందుకంటే వారి రోగాలు తగ్గించమని. కానీ అలాంటి శక్తి ఆయనకే ఉంటే ఆయనే రోగాలను తగ్గించవచ్చు కదా? మరి పుట్టపర్తిలో పెద్ద హాస్పిటల్ ఎందుకు కట్టించారు? చివరకు చూస్తే ఆయనే హాస్పిటల్లో చనిపోయారు.

ఇక్కడ చూస్తే దేవుని శక్తి పరిమితం, ఆ పరబ్రహ్మ యొక్క శక్తి అపరిమితం అని తెలుస్తుంది. అలానే దేవుళ్ళ యొక్క జ్ఞానం కూడా పరిమితం, పరబ్రహ్మ యొక్క జ్ఞానం అపరిమితం. అందుకే ఈ సృష్టిలో మనం ఎంత నేర్చుకున్నా నేర్చుకోవలసినది ఇంకా ఎంతో ఉంటుంది అని పత్రి గారు మనకు చెప్పారు.

ఉదాహరణకు శివుడు ఇంకా ధ్యానం చేస్తున్నాడు అని అందరికి తెలుసు. ఒకసారి దేవతలు వెళ్ళి శివుడును ఇంకా ధ్యానం ఎందుకు చేస్తున్నారు? అని అడిగినప్పుడు. మీరంతా నాకు అన్నీ తెలుసు అనుకుంటున్నారు కానీ నేను తెలుసుకోవలసినవి ఇంకా ఎన్నో ఉన్నాయి అని ఆ శివుడు అన్నారు.

ఇంకా చూస్తే ఆ పరబ్రహ్మ ఆత్మగా అందరిలో అంతటా ఉన్నాడు. అందుకే ఆయనను మనం ధ్యానించాలి అంత గొప్పవాడు అయిన పరబ్రహ్మను, ఆయన యొక్క గొప్పతనాన్ని భగవద్గీతలో కూడా చెప్పబడింది. విశ్వరూపం సందర్శన యోగంలో కృష్ణుడు అర్జునుడికి ఆయన యొక్క విశ్వరూపం

చూపించారు.

కోటి సూర్యుల కాంతితో ప్రకాశించే ఆ పరబ్రహ్మ యొక్క విశ్వ రూపాన్ని అర్జునుడు తన మామూలు కళ్ళతో చూడలేకపోయాడు. అప్పుడు శ్రీకృష్ణుడు అర్జునునకు తన జ్ఞాన నేత్రాన్ని ప్రసాదించి ఆ పరబ్రహ్మ యొక్క విశ్వరూపాన్ని చూపించారు.అప్పుడు అర్జునుడికి మతి పోయింది, ఆ పరబ్రహ్మ యొక్క విశ్వరూపాన్ని చూసి, ఆయన యొక్క ప్రకాశాన్ని చూసి ఆశ్చర్య పోయాడు. మరి అలాంటి పరబ్రహ్మని ఆశ్రయించాలంటే పత్రి గారు బోధించిన “శ్వాస మీద ధ్యాస” ధ్యానం చేయాలి.

పరబ్రహ్మ అనంతశక్తి కలిగిన వాడు అని తెలుసుకున్నాము. ఆయన అనంత శక్తివంతుడు అని ఎలా తెలుస్తుంది? అంటే చూడండి ఆయన 84 లక్షల రకాల జీవులలో ఆత్మగా ఉండి, వాటిని నడిపిస్తున్నాడు. ఆత్మ అంటే పరబ్రహ్మ అంత శక్తివంతమైనవాడు.

ఇక్కడ మీరు గమనిస్తే ఆ ఆత్మ కనుక మీ శరీరంలో నుంచి తప్పుకుంటే, శరీరం శవం అవుతుంది. అప్పటివరకు ఈ శరీరం ఎన్నో పనులు చేసింది, అంటే నడిచింది, పనిచేసింది, చూసింది, మాట్లాడింది, విన్నది అన్నిపనులు చేసింది. కానీ ఆత్మ తప్పుకున్న తర్వాత ఆ శరీరం ఏ పని చేయలేదు.

ప్రస్తుత డాక్టర్స్ దగ్గర ఎంతో టెక్నాలజీ ఉంది. ఆ టెక్నాలజీనీ ఉపయోగించి ఏదైనా చేయొచ్చు అని అనుకుంటారు. కానీ ఆత్మ తప్పుకుంటే ఎంత స్పెషలిస్ట్ డాక్టర్ అయినా ఏమీ చేయలేడు. ప్రాణం పోయిన మనిషిని బ్రతికించలేడు, కూర్చోబెట్టలేడు, చివరకు చిటికెన వేలు కూడా కదిలించలేడు. అంటే ప్రపంచంలో ఉన్న ఎంతమంది స్పెషలిస్ట్ లు వచ్చినా వేలు కూడా కదిలించలేరు.

భూమి మీద ఉన్న ఎనిమిది వందల కోట్ల మంది మానవులలో

ఎవరూ కూడా ఆత్మ తప్పుకున్న శరీరాన్ని బ్రతికించలేరు. కానీ ఇక్కడ మీరు గమనిస్తే ఆత్మ ఉన్న శరీరం ఎన్నో పనులు చేస్తుంది. నడవటం చేస్తుంది, మాట్లాడటం, పరిగెత్తడం ఇలాంటివి ఎన్నో పనులు చేస్తుంది. అంటే వందలకోట్లమంది చేయలేని పని ఆత్మ ఒక్కటే చేస్తుంది. అందుకే ఆత్మ అంత గొప్పది అని తెలుసుకోవచ్చు.

మానవుడు ఒక్కడిలోనే కాదు జంతువులు, పక్షులు ఇలా సృష్టిలోని 84 లక్షల రకాల జీవరాశులు అన్నింటిలోనూ ఆత్మ ఉంది. ఆత్మవల్లే ఇవన్ని పని చేస్తున్నాయి అంటే ఆత్మ అనేది ఎంతో శక్తివంతమైనది, ఎవరి ఊహకి అందనిది అని తెలుసుకోవచ్చు.

చిన్న ఉదాహరణ చూద్దాం: ఒకడు వారి ఫ్రెండ్స్ తో ఎన్నో ప్రగల్భాలు పలుకుతాడు, నాకు ఎంతోమంది మినిస్టర్స్, పోలీస్ ఆఫీసర్స్ ఎందరో తెలుసు, నేను తలచుకుంటే ఏదైనా చేయగలను, ఎవరినైనా లేపేయగలను అని గొప్పగా అన్నాడు.

కానీ వాడు రాత్రి పడుకున్నాక హార్ట్ ఎటాక్ వచ్చింది, ఆ శరీరం నుంచి ఆత్మ తప్పుకుంది, వాడు శవమైపోయాడు. అప్పుడు అతని శరీరాన్ని ఇంటి బయట పెడతారు. అప్పుడు వారి ఫ్రెండ్స్ వచ్చి నీ శత్రువు వచ్చాడు, నువ్వు ఏదైనా చేస్తానన్నావు కదా? చెయ్యి అన్నారు.

కానీ అతను ఏమైనా చేయగలడా? అంటే అతని చిటికెన వేలు కూడా అతను కదిలించలేడు. అప్పటివరకు ఎంతో అహంకారంతో విర్రవీగిన అతను ఆత్మ తప్పుకున్నాక ఏమీ చేయలేక పోయాడు.

అందుకే ఆ పరబ్రహ్మ అంటే ఆత్మ ఎవరిలోనైనా ఉన్నంతవరకే ఏదైనా చేయగలరు. ఆత్మ లేకపోతే ఏమీ చేయలేరు, ఆఖరికి ఆ శరీరం కుళ్లిపోయి అదృశ్యమైపోతుంది.

అందుకే ఆత్మ అంత శక్తివంతమైనదని తెలుసుకోవాలి. కానీ

లోకంలో అంత శక్తివంతమైన ఆత్మకి ఏమైనా విలువ ఇస్తున్నారా? అంటే లేదు అనే చెప్పాలి. కుళ్ళి పోయే శరీరానికి విలువ ఇస్తున్నారు కాని ఆత్మకి విలువ ఇవ్వటం లేదు.

శరీరాన్ని అయితే మూడు పూటలా ఆహారం పెట్టి, మధ్య మధ్యలో స్నాక్స్ పెట్టి పోషిస్తున్నారు. ఇంకా ఈ శరీరాన్ని ఎంతో అందంగా అలంకరిస్తారు ఎంతో జాగ్రత్తగా ఆరోగ్యాన్ని చూసుకుంటారు, దేహాన్ని ఎంతో సుఖపెడతారు కానీ ఆత్మని అసలు పట్టించుకోరు. ఇదే విచిత్రం.

కానీ శరీరాన్ని కాదు ఆత్మను పట్టించుకోవాలి, ఆత్మ యొక్క విలువ తెలుసుకోవాలి. ఆత్మ లేకపోతే శరీరమే లేదు, అని తెలుసుకుంటే ఆత్మ అంటే పరబ్రహ్మ మీద ధ్యాస పెట్టి పత్రి గారు చెప్పినట్టు ధ్యానం చేస్తారు అంటే "శ్వాస మీద ధ్యాస" ఉంచి ధ్యానం చేస్తారు.

శరీరానికి ఆహారం ఎలాగో! ఆత్మకు  ధ్యానం అలాగ. అందుకే నేను నెలకు 27 రోజులు శరీరానికి కేటాయించండి, మిగతా మూడు రోజులు భీమవరం వచ్చి, ఆత్మ మీద దృషి ఉంచండి అంటాను. అలానే రోజులో ఉన్న 24 గంటలులో మూడు గంటలు జూమ్ లో ధ్యానానికి కేటాయించండి అంటాను.

అందుచేత ఆత్మే సత్యం అని  తేలుసుకోవాలి. "దేహం నేను కాదు, ఆత్మే నేను" అని తెలుసుకుని ఆత్మ గురించి కష్టపడాలి. ఆత్మకు లాభించే పనులే చేయాలి, జీవితాన్ని వృధా చేసుకోకూడదు. శరీరానికి ఏమి చేసినా అంతా వృధానే, అందుచేత శరీరం కోసం చేయువలసిన పనులు తగ్గించుకోవాలి.

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) మరణించకముందే మరణించాలి - రూ.130/-
10) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
11) "గ్రైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
12) గీతాసందేశం - రూ.120/-
13) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) శాస్త్రాల అర్థం-అంతరార్థం - రూ.70/-
28) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
29) జ్ఞాన జ్యోతి - రూ.70/-
30) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
31) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
33) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
34) బుద్ధుని సందేశాలు - రూ.70/-
35) భూతదయే దైవత్వం - రూ.70/-
36) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
37) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
38) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
39) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
40) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
41) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
42) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
43) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
44) అతీంద్రియ శక్తులు - రూ.60/-
45) ఆలోచించండి - రూ.60/-
46) నిర్వాణ మార్గం - రూ.60/-
47) ధ్యానులకు సూచనలు - రూ.60/-
48) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
49) సంకల్పమంటే? - రూ.50/-
50) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
51) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
53) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
54) మూడురకాల జీవితాలు -రూ.40/-
55) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
56) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
57) బ్రహ్మం అంటే? -రూ.40/-
58) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
59) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
60) మహాత్ముల సందేశాలు - రూ.40/-
61) సత్యం - రూ.40/-
62) చక్రాలు - రూ.40/-
63) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
64) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
65) మౌన ధ్యానం - రూ.40/-
66) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
67) శాకాహారమే మానవాహారం - రూ.15/-
68) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : తటవర్తి వీర రాఘవరావు, తటవర్తివారి వీధి,
భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



పత్రీజీ ఆశ్చర్యకరమైన విషయాలు కొన్ని చెప్పడం జరిగింది. అవేమిటో తెలుసుకుందాం.

- “చుట్టు ప్రక్కల మనుషులందరూ చనిపోవడం చూస్తున్నా, నేనేదో ఉండేవాడిని అన్నట్టుగా జీవించడమే ఆశ్చర్యకరమైన విషయం”.
- “ఎందుకోసం అయితే జన్మ తీసుకున్నామో! అది చేయకుండానే తిరిగి వెళ్ళిపోవడం ఆశ్చర్యకరం”
- “సత్యం కోసం వచ్చిన వాళ్ళం ఆ సత్యాన్ని తెలుసుకోకుండా వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం”
- “ఆనందంగా జీవించడం కోసం వచ్చిన వాళ్ళం ఆనందం వదిలిపెట్టి ఏడిపిస్తూ, ఏడుస్తూ వెళ్ళిపోవడమే ఆశ్చర్యకరమైన విషయం”.
- “చావు అనేది ఆశ్చర్యకరమైన విషయం కాదు”
- “ఆత్మ ఉన్నతి కోసం, ఆత్మ ప్రగతి కోసం నిర్ణయించుకొని ఒక ప్రణాళిక రచించుకొని భూమి మీదకి వచ్చినవారు అది కాకుండా దేహ ఉన్నతి కోసం, దేహ ప్రగతి కోసం, దేహ సుఖాల కోసం ప్రయత్నించడమే ఆశ్చర్యకరమైన విషయం అన్నారు”.
- “ఎందుకోసం అయితే జన్మ తీసుకున్నామో అది చేయకుండానే తిరిగి వెళ్ళిపోవడం ఆశ్చర్యకరమైన విషయం అన్నారు”.
- “తనను తాను తెలుసుకోకుండా ఎన్నో తెలుసుకోవడానికి మానవులు ప్రయత్నిస్తున్నారు”. ఇదే ఆశ్చర్యకరమైన విషయం.

రూ.70/-

- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు